గుంటూరు, ఏప్రిల్ 4: రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు నెలచివరిరోజు [వర్కింగ్ డే] జీతాలు యివ్వడం పరిపాటి. అటువంటిది ఈసారి జిల్లా పౌరసంబంధ కార్యాలయ సిబ్బందికి, కలెక్టరేట్ సిబ్బందికి, మరికొన్ని శాఖల వారికి మార్చి 31న కాని, ఏప్రిల్ ఒకటిన కాని జీతాలు అందలేదు. తాము స్టేట్‌బ్యాంక్ హెడ్ ఆఫీసుకు 31, ఒకటి తేదీలలో వెళ్ళామని, కాని తమకు పని ఒత్తిడి తగా పెరుగుతూ వున్నందువల్ల జీతాల మొత్తం యివ్వలేకుండా వున్నామని స్టేట్‌బ్యాంక్ హెడ్డాఫీసు వారు చెప్పినట్లు రాష్ట్ర ప్రభుత్వ సిబ్బంది అధికార ప్రతినిధి, శ్రీ ప్రతినిధికి తెలియజేశారు. ఒక్క కర్నూలు కార్యాలయం తప్పిస్తే ఒకటి స్టేట్ బ్యాంకుకి వెళ్ళి కార్యాలయ సిబ్బంది జీతాలు యివ్వమని తెస్తారు. వీరి జీతాల విషయమై ట్రెజరీ పద్దులతోనే స్టేట్‌బ్యాంకుకి పంపుతుంది. ట్రెజరీ శాఖతోను స్టేట్‌బ్యాంకు తెరవకపోతే తెరవలేదని, పని ఒత్తిడి ఎక్కువగా వుంటే ఒవర్‌టైమ్ చేసి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సహాయం చేయవచ్చునని ఆ అధికార ప్రతినిధి అన్నారు.

ఆర్థిక సంవత్సరం మార్చి 31 తో ముగియడంవల్ల బ్యాంకులలో పని చాలా హెచ్చుగా వుర్నట్లు చెప్పుకుంటున్నారు.

సమాచార మంత్రి వాగ్దానం ప్రకారం

గుణ్ణంపల్లి గ్రామంలో ఇంటింటికి దీపం

[స్వకీయ విలేకరి]

ఏలూరు, ఏప్రిల్ 4: ఇక్కడకు సుమారు 30 కిలోమీటర్ల దూరంలో భీమడోలు పంచాయితీసమితికి చెందిన గుణ్ణంపల్లి గ్రామములో పారిజనులకు, జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆర్థిక సహాయంతో 94 కాళ్ళతో గృహాలు ఒక్కొక్కటి 5 వేల రూపాయల వ్యయంతో నిర్మించబడి, ఈ కాలికి 79వ నంబరు వెలలో ముఖ్యమంత్రి డా. చెన్నారెడ్డి ప్రారంభోత్సవం చేయబడింది.

ఆనాడు ముఖ్యమంత్రి డా. చెన్నారెడ్డి ఈ కాలివాసుల ఉపాధికల్పనకు ఇంటింటికి ఒక, గేదె ఒక కొబ్బరి మొక్క ఇచ్చి, ఇంటింటికి ఒక దీపం ఏర్పాటుచేస్తామని వాగ్దానం చేశారు. ఈసారికు అధికారులకు ఆదేశాలు కూడా ఇచ్చారు.

ఈ కాలివాసులకు ఇంటింటికి ఒక కొబ్బరిమొక్క ఇంటింటికి గేదె ఇవ్వడానికి ఏర్పాటు జరిగినది.

ఈ కాలనీలో ఇంటింటికి దీపం కార్యక్రమానికి జిల్లాకలెక్టరు శ్రీ ఎం. నారాయణరావు మొన్న ప్రారంభోత్సవం చేశారు.

కాలివాసులు ప్రభుత్వం వల్ల పొందిన ప్రయోజనాలతో తృప్తిపడి కూర్చోక, తమ కుటుంబ ఖర్చులు తగ్గించుకొని, ఇంటింటికి దీపం పథకం క్రింద ఇంటికి ఒక్కటి చొప్పున ఏర్పాటు చేసుకొని, ఇంటింటికి ఒక కొబ్బరి మొక్క నాటి, ఇంటింటికి ఒక గేదె ఇవ్వడానికి ఏర్పాటు జరిగినది.

ఈ కాలనీలో ఇంటింటికి దీపం కార్యక్రమానికి జిల్లాకలెక్టరు శ్రీ ఎం. నారాయణరావు మొన్న ప్రారంభోత్సవం చేశారు.

కాలివాసులు ప్రభుత్వం వల్ల పొందిన ప్రయోజనాలతో తృప్తిపడి కూర్చోక, తమ కుటుంబ ఖర్చులు తగ్గించుకొని, ఇంటింటికి ఒక కొబ్బరి మొక్క నాటి, ఇంటింటికి ఒక గేదె ఇవ్వడానికి ఏర్పాటు జరిగినది.

ఈ కాలనీలో ఇంటింటికి దీపం కార్యక్రమానికి జిల్లాకలెక్టరు శ్రీ ఎం. నారాయణరావు మొన్న ప్రారంభోత్సవం చేశారు.

బలహీనవర్గాలకు సౌకర్యాల కల్పన క్రింద ఈ కాలనీ అత్యంత స్వల్పకాలంలో నిర్మితమైనందుకు ఇతర సౌకర్యాలు కల్పిస్తున్నందుకు సమితి అధికారి శ్రీ అంజయ్య గాంధీ, ఇతర అధికారులకు శ్రీ నారాయణరావు అభినందించారు.

24 మంది కాలనీవాసులకు పాడిపశువులను, దిక్కులు, కుట్టుమిషన్లను కొనుగోలు చేసేందుకు భీమడోలు ఆంధ్రాబ్యాంక్, జిల్లా పశువైద్యశాల కులాల సర్వేను కోఆపరేటివ్ సంస్థ సంయుక్తంగా ఇచ్చిన రు 69 వేలు బుణమంజూరు పత్రాలను జిల్లా కలెక్టరు అందజేస్తారు.

ఇంగుటూరు ఎం. ఎల్. ఎ. శ్రీ కడియాల సత్యనారాయణ సభకు అధ్యక్షత వహిస్తూ అర తగల బలహీనవర్గాల వారికి ప్రభుత్వ మిచ్చిన ప్రోత్సాహక, బుణాలను సక్రమంగా వినియోగించుకోవలసిందిగా సూచించారు.

ఏలూరు డివిజనల్ ఎలెక్ట్రిసిటీ ఇంజనీరు శ్రీ టి. శేషారావు ప్రసంగిస్తూ, ఈ కాలనీలోని 94 ఇళ్ళకు రు. 19,650 లు వెచ్చించి ఇంటికొక విద్యుత్‌బల్బు అమర్చామని, ఇనిగాక 14 వీధిదీపాలు కూడా అమర్చారని తెలిపారు.

ఇంటింటికి దీపం పథకం క్రింద పెద పాడు, పళ్లజర్ల పంచాయితీ సమితుల

గంటల పంచాంగం

1980 న సం. ఏప్రిల్ 5 శనివారం శ్రీ క్రోధినామ సం. చైత్ర బహుళ పంచమి తె. 5—31, అనూరాధ సా. 5—52, వర్జ్యం రా. 11—47 ల 1—28 కు.

1980 న సం. ఏప్రిల్ 6 ఆదివారం బహుళ షష్ఠి (పూర్తి) జ్యేష్ఠ సా. 7—12 వర్జ్యం. రా. 3—28 ల 5—7 కు.

శ్రీ రౌద్ర నామ సం. చైత్ర బహుళ పంచమి శనివారం

శివలెంక శంభుప్రసాద్ సంపాదకుడు (1938 - 1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయని యొకపరిచిన
నరవర యప్రియము తన మనంబునకుగడు
పరులకు నవి సేయకునిదే
సరాయణము సకలధర్మవిశేషజ్ఞుల్.
(మహాభారతము.)

ప్రతిపక్షాల బాధ్యత

జనతా పార్టీ సంక్షోభాన్ని తగ్గించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు వార్తలు తెలుపుతున్నాయి. రాష్ట్రీయ స్వయం సేవక సంఘంలో జనతా పార్టీ ప్రముఖులు సభ్యులుగా ఉండకూడదని జనతా వారే అంటున్నారు. మాజీ జనసంఘం వారు ఈ షరతుకి ఒప్పుకొనటంలేదు. సంక్షోభంగా వర్ణింపబడేది దీని వలననే ఏర్పడింది. రాష్ట్రీయ స్వయం సేవక సంఘం వారు "హిందుత్వా"నికి ప్రాధాన్యం ఇస్తున్నారు. దేశంలో హిందూ రాష్ట్రం నెలకొల్పాలని వారు కోరుతున్నట్లు తోస్తుంది. ఈ మాటలకి అర్థం చెప్పటం కష్టం. భారత దేశంలో హైందవులుగా గుర్తింపబడే వారిలో చాలా వైవిధ్యం కనిపిస్తుంది. హైందవ సంప్రదాయాలుగా గుర్తింపబడే వాటిలో కొన్ని ఆధునిక భావాలకి విరుద్ధంగా ఉన్నాయి. అయినప్పటికీ జనసామాన్యంలో హైందవులు, హైందవేతరులు అన్నవారు వేరు అన్న భావం ఉన్నట్లే అంగీకరించాలి. తాము హైందవులమని అనుకునేవారు కొందరు రా. స్వ. సం. పలుకుబడి పెరిగితే మూఢనమ్మకాలవంటివి పెరుగుతాయని భయపడుతారు. మరి కొందరికి రా. స్వ. సం. పలుకుబడి అధికం అయితే హైందవ సంప్రదాయాలుగా గుర్తింపబడే వాటిని వ్యతిరేకించేవారు రాజకీయాలలో తీవ్రవైఖరులని అవలంబిస్తారన్న భయం ఉంటుంది. హైందవులే దేశంలో అధిక సంఖ్యాకులు కనుక వారి అధిక్యాన్ని తలుచుకుని భయపడే ఇతర మతంవారు రాష్ట్రీయ స్వయం సేవక సంఘాన్ని తలుచుకుని మరింత భయపడుతారని అనిపిస్తుంది. మొత్తంమీద హైందవాభిమానాన్ని ఎక్కువగా ప్రదర్శించే వారికి హైందవేతరులేకాక హైందవులుగానే పరిగణింపబడేవారే దూరంగా ఉంటున్నారంటే అతిశయోక్తికాదు. ఈ యథార్థాన్ని గుర్తించిన రాజకీయవాదులు రాష్ట్రీయ స్వయం సేవక సంఘానికి దూరంగా ఉన్నట్లు చెప్పుకొనక తప్పటంలేదు. జనతా పార్టీలో ఉండే మాజీ జనసంఘంవారు ద్వంద్వ సభ్యత్వాన్ని వదులుకొనాలని అనటం వెనుక ఈ వైఖరే ఉంటుందని అనుకొనవలసి వస్తోంది. శ్రీ చరణ్ సింగ్, శ్రీ జగ్‌జీవన్‌రామ్‌లు వదిలి వెళ్ళిపోయిన తరువాత జనతాలో మిగిలినవారు కొందరు మాజీ కాంగ్రెసువారు, సోషలిస్టులు, మాజీ జనసంఘం వారు అనలే బలహీనులయిపోయి ఉన్న ఈ రాజకీయ పక్షంలోనుంచి జనసంఘం వర్గాన్నికూడా బయటికి పంపివేసినట్లయితే ఇక మిగలే బలం ఏమిటో అర్థం కాదు. త్వరలోనే శాసనసభ ఎన్నికలు జరుగబోతున్నాయి. చిలవలు పలువలు అయిపోయిన ప్రతిపక్షాలు శ్రీమతి గాంధీకి మంచి పోటీగా ఉండలేవు. అధికారంలో ఉండేవారిమీద కొన్ని బాధ్యతలు ఉన్నట్లే ప్రతిపక్షాలలో ఉండే వారిమీద కూడా కొన్ని బాధ్యతలు ఉంటాయి. జనంలో ఎక్కువ మందికి ఇష్టంలేనివారు వోటుల ద్వారా తొలగింపబడటం ప్రజాస్వామ్యం యొక్క లక్షణం, ఒకరు తొలగిపోతే ఇంకొకరు అధికారంలోకి రావటానికి వీలు ఉండాలి. ఈ వీలుని కల్పించే బాధ్యత ప్రతిపక్షాలమీద ఉంటుంది.

ఎన్నికల్లో పోటీకి పోలీసుల అభ్యర్థులు

లక్నో, ఏప్రిల్ 4 : రాబోవు శాసనసభ ఎన్నికలలో 50 మంది అభ్యర్థులను నిలబెడ్తున్నట్లు ఉత్తరప్రదేశ్ పోలీస్ ఉద్యోగుల సంఘపు కమిటీ తెలిపింది.

ఇటీవల కమిటీ సమావేశంలోనే నిర్ణయం కైకొన్నది. అభ్యర్థులను మాజీ పోలీసులు, సైనిక అధికార్లు, ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులు, ఉత్సాహవంతులైన యువకుల నుండి ఎంపిక చేస్తారు.

గత లోక్‌సభ ఎన్నికలలో దాదాపు లక్షమంది పోలీసు ఉద్యోగులకు వోటు హక్కు లేకుండా పోయినందుకు ఎన్నికల అధికారులే కారణమని సమావేశం విమర్శించింది.

రాబోవు ఎన్నికలలో తమకు పోస్ట్ ద్వారా వోటు హక్కును వినియోగించుకునే వీలు కలిపించాలని సమావేశం విజ్ఞప్తి చేసింది.

(హి. స.)

మాఖలీ సమస్య

(ఈ క్రింది 'మాఖలీ సమస్య' ఎందిన వారందరికీ ఒక నెలరోజులపాటు ఆంధ్ర పత్రిక సంపుతామని, పాఠకులందరికీ విజయవాడ—హైదరాబాదు ఎడిషన్‌లలో ఏదో ఒకటి సంతోషమని, సమస్య పోష్టు కార్డులపైన మాత్రమే వ్రాసినందువలనను.)

ఉప్పు మిల్లి

మాఖలీలో బడికి భవనం లేదు.

పిండిపోలి ఉదయ భాస్కర్, కేరి, శ్రీరామమూర్తి, ఉప్పుమిల్లి, సాయిరాం, (తూ. గో.)

కొత్తూరు

మాఖలీలో నీటి కొరకు ఉందికాని తంపులో నీరురాదు.

మోహనం, సంతయ్య, కొత్తూరు, కృష్ణమోహనరావు. (వి. వి.)

రావగుడెపలి

మాఖలీలో పామింది కాని రాగి నీరులేదు. పాడుబడింది, రహదారి సౌకర్యం లేదు.

పి. పుల్లయ్య, బ్రహ్మగుడిపల్లి, పయూ బంగారు, (కడ.)

అఫ్ఘన్ సమస్య: బారత్-జైరీ ఏకాభిప్రాయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4 దేవుత్య, రాజకీయ మార్గాలలో అఫ్ఘన్ సమస్యను పరిష్కరించడం అవసరమని భారత్, జైరీలు అంగీకరించాయి.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, జైరీ అధ్యక్షుడు మొబుటూ సీసీసీక్ ఈ ప్రాంతంలోని పరిస్థితి గురించి కూడా చర్చించారు. చైనా సందర్శించిన పర్యాన శ్రీ మొబుటూ అక్కడ తాము జరిపిన చర్చల గురించి శ్రీమతి గాంధీకి తెలియజేశారు. పోలీ వ్యవహారాల శాఖ ప్రతినిధి ఒకరు ఈ సంగతి తెలియజేశారు.

భారతదేశం కొత్త నాయకులతో స్వయంగా పరిచయం చేసుకునేందుకు తమిళనాడుకి వచ్చారని శ్రీ మొబుటూ అన్నారు. ఆఫ్రికాలో పరిస్థితి గురించి శ్రీమతి గాంధీకి వివరించారు.

నేటి విందు వ్యవస్థ పరిస్థితి గురించి నాయకులిద్దరూ చర్చించారు. అంతర్జాతీయ వ్యవహారాలలో ఈ ఉద్యమం ప్రాధాన్యాన్ని ఆయనకు ఉభయులూ వివరించారు. ఉభయదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలపడాలని అంగీకరించారు.

లోపభూయిష్టమైన పరీక్షా విధానం-1

మనిషిని విద్యావిధానాన్ని గురించి విమర్శలనేకం ఉన్నాయి. ఈ విషయంగా బ్రిటిష్ ప్రభుత్వకాలంనుండి ఎన్నోకమిషన్లు, కమిటీలు వేయడం జరిగింది. మెకాలే మినిట్స్, —ఉడ్స్ డిస్పాచ్, హంటర్ కమిషన్, లార్డ్ కర్జన్ యూనివర్శిటీరిఫార్మ్స్‌పిక్లన్ కమిషన్, అబ్బాండ్ ఉడ్స్‌రిపోర్ట్, సార్జంట్‌రిపోర్ట్, రాధాకృష్ణన్‌కమిషన్, కొఠారికమిషన్—అన్నీ మన దేశంలో విద్యావిషయకంగా సంస్కరణలకు సంబంధించి మార్గదర్శనం చేశాయి. వీటిలో కొన్ని నెలుగుమాస్టే మరికొన్ని కనుమరుగు అయిపోయాయి. నేటికీ విద్యా విధానంలో లోపాలని సవరించేందుకు మరికొన్ని, పథకాలు కొత్తవి. పిటిషన్ అనేక రూపాలలోనే రూపొందుతున్నాయి. అన్నిటిలోనూ ఖరీదయింది, అంగబలం లేకుండేయంటే, అలాగే ఉన్నాయి. ప్రతిపాదిత విద్యావిధానాన్ని మార్చాలని అంటూ ప్రతి విద్యా పథకంపైన పత్రికలలో, పుస్తకాలలో, గోష్ఠులలో, బల్లగుద్ది చెబుతున్నారు. ఈ వ్యాసంలో పరిశీలనకు వచ్చిన విద్యావిధానాన్ని పరిశీలించడం కుదరదు కనుక విద్యా విధానంలో ప్రముఖమైన పరీక్షా విధానాన్ని మార్చి కొన్ని విషయాలు ముచ్చటిస్తాను.

లోపభూయిష్టమైనది మన పరీక్షా విధానమనేది ఇంచుమించు ఏకాభిప్రాయం అని చెప్పవచ్చును. కారణాలు అనేకం. ప్రాథమిక స్థాయిలో స్కూల్లో డిటెన్షన్ లేకపోవటాన, సెకండరీ స్థాయిలోను అదే పద్ధతి కొనసాగటాన [తమిళ రాష్ట్రంలో] పునాదిలోనే కుంటుపడక ఆరంభమైంది. సంవత్సరమంతా స్కూలుకి వచ్చి, రాత్రి అల్లరి చిల్లరిగా తిరిగి సైతరగతికి ప్రమోట్ అవుతూ, ఇంకా అటెండెన్సు తదితర యిబ్బందులేమైనా కొస్తే పోలీసుల్ సర్టిఫికెట్‌లో వదిలించుకోవడాన అరమరికలు శ్రద్ధపోయింది. కొందరి బంధువులే క్షుణ్ణంగా చదవాల్సిన అవసరం లేకుండా చదువుతారే! సందాయితీ రాజకీయాలు పుణ్యాంగా ప్రాథమిక స్థాయి మరింత దెబ్బ తింటున్నది. ధనవంతుల పిల్లలు, కాన్వెంట్లు, పబ్లిక్ స్కూళ్లు మొదలుతుంటే, సామాన్యుల పిల్లలు ఈ సందాయితీ, ముచ్చివిల్, ప్రభుత్వ స్కూళ్లలోనే చదవాల్సి వస్తుంది. ఈ పద్ధతిలో అన్ని క్లాసులలో ఆవలీలగా గట్టెక్కిన విద్యార్థి పదో తరగతికి వచ్చేసరికి మార్చి—సెప్టెంబర్—మార్చితో మస్తీ పట్టాల్సి వస్తుంది. అక్కడ మండి బయటపడి కాలేజీలో ప్రవేశించినా వారి ప్రమాణాలు అంతంత మాత్రమే. ఇక్కడా కాలేజి ఎగ్గొట్టి యత్నాలనికే ప్రయత్నం. పరీక్షలు వ్రాయాలంటేనే ప్రాణం మీదకు వచ్చినట్లుంది. సంవత్సరమంతా జరిగిన పాఠాలపై అవగాహన ఉండదు. విషయ జ్ఞాన ముండదు. అంత సీలబస్ చివరి రోజుల్లో చదవాలంటే గుండె దడ పుట్టుకొస్తుంది. కాబట్టి నవకబారు గైడ్లని ఆశ్రయించక తప్పదు. అందులోను ఒక పువ్వో, రెండు పువ్వులో అంటే ముఖ్యమో అతి ముఖ్యమో అని గుర్తుపెట్టిన ప్రశ్నలు, లేదంటే పెద్దప్రశ్నలో, మాస్టర్లో గుర్తుపెట్టి ఉంచిన ముఖ్యమైన ప్రశ్నలు మాత్రమే చదువుతాడు. అవి రాలేదంటే పరేషన్! వచ్చినా కొన్ని చదవటానికి ఇబ్బంది ఉండి వదిలేస్తారు. కాబట్టి కాపీయింగ్‌కి ప్రయత్నిస్తారు. నిజానికి కాపీయింగ్ అనేది ప్రముఖమైన లలితకళస్థాయికి ఎదిగిపోయింది ఈ స్థితిలో పరీక్షల పర్యవేక్షణ అధ్యాపకునికి గుండె దడ, అబద్ధపు కాపీచేసే ప్రబుద్ధులకు కొంత ఓపి ప్రశ్నలు ఏనమూధానాన్వాయాలో ఏ పుస్తకంలో ఎక్కడుంటుందో తెలియదు. అల్లరి చిల్లరిగా తిరిగినవారి విషయం ఇలా ఉంటే అంతో ఇంతో తడిచే విద్యార్థులలో ఆత్మధికళతం జట్టిస్థాయం పెట్టాల్సిందే. పాఠం గురించి అందులోని విషయం గురించి సృష్టమయిన అవగాహన ఉండకపోయినా కొన్ని ప్రశ్నలకయినా సమాధానాలు బిట్టే పట్టటం తప్పని సరి... లేదంటే పరీక్ష పాసుకావడంకుదరదు. గైడ్సులో బాటు గెస్ పేపర్స్ అంటూ విడుదలయ్యేవి మరి కొన్ని. గత రెండు మూడేండ్లుగా పదో తరగతి ప్రశ్నాపత్రాలు వెల్లడి అంటూ అంతులేని గడ్డరగోళం జరుగుతున్నది. ఇక పరీక్షల విధానానికొస్తే, ఇటీవల కాలంలో ఏకపరీక్ష ప్రవేశపెట్టిన సమయానికి జరగటంలేదు. అర్థం పర్థంలేని వాయిదాలు, వలుగురుచేరి అల్లరి చేయడంతో వాయిదా వేయడం. ఈ వాయిదా లనేవి ఒక్కోసారి రోజులు, వారాలు దాటి సంవత్సరాల్లోకి ప్రవేశించినట్లు ప్రముఖ విద్యావేత్త వి. వి. జాన్‌గారి అభిప్రాయం.

(ఇంకావుంది)

—నెల్లూరి సత్యనారాయణ

శాసన సభ బడ్జెట్ సమావేశం సమీక్ష

ప్రభుత్వంపై స్వపక్షీయుల విమర్శ, మంత్రులగైరాహాజరు, పార్టీవారూ

రాష్ట్ర ప్రభుత్వ విధానాలను ప్రతిపక్షాల వారు విమర్శించడం మామూలే అయినప్పటికీ ఇటీవల జరిగిన రాష్ట్ర ఉభయ శాసన సభల బడ్జెట్ సమావేశాలలో అనేక సందర్భాలలో అధికార పక్ష సభ్యులు కూడా ప్రభుత్వ విధానాలను ప్రభుత్వ కార్యక్రమాలను అనుసరిస్తున్న తీరుతెన్నులను తీవ్రంగా విమర్శించడం గమనించ దగ్గ విషయం.

రాష్ట్రంలో విపరీతంగా పెరిగిపోయిన నిత్యావసర వస్తువుల ధరలు, కిరోసిన్, డీజిల్ ఆయిల్, పంచదార, సిమెంటు వంటి వస్తువుల కొరత, విద్యుత్ కొరత, విద్యుత్ కొరత వల్ల రైతాంగం ఎదుర్కొంటున్న ఇబ్బందులు, రైతుల ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు లభించని స్థితి, మంచి నీటి సమస్య, రాష్ట్రంలో కీలకంగా శాంతి భద్రతలు, ఆహారధాన్యాల—మొదలైన అంశాలను అన్ని పక్షాల సభ్యులు ప్రభుత్వ దృష్టికి ఈ సమావేశంలో తీసుకువచ్చారు.

ప్రభుత్వంలో పెరిగిపోయిన అవినీతిని ప్రతిపక్షాల వారు విమర్శించగా, కుంగ్రెస్ ఇందిరా కాంగ్రెస్ శాసన సభ్యులు ఇళ్ళపై పోలీసులు జరిపిన దాడులను అధికార, ప్రతిపక్ష సభ్యులు శాసన సభల నిడితంగా విమర్శించడమే గాక సభనుండి విప్రమింపజేయడం కూడా జరిగింది.

ముఖ్యమంత్రితోసహ అనేకమంది మంత్రులు తరచుగా ఉభయ సభలకు గైర్హాజరు కావడం రెండు సభలలో సభ్యుల విమర్శలకు గురి కావలసి వచ్చింది. ఈ విషయమై శాసన సభల వాకౌటులు జరిగాయి.

రాష్ట్రంలో ముఖ్యంగా కరంగల్ జిల్లాలో జరుగుతున్న రాజకీయ హత్యలనుగూర్చి ఉభయ పక్షాలకు చెందిన సభ్యులు అందోళనను వ్యక్తం చేశారు.

శాసన సభ బడ్జెటు సమావేశాలు ఫిబ్రవరి 8వ తేదీన ప్రారంభమై మార్చి 28వ తేదీ వరకూ జరిగాయి. ఈ సమావేశాలు పూర్తి మార్చిదులుకూడా జరిగాయని చెప్పాలి.

శాసనసభ సమావేశాలు ప్రారంభం నాటికి 239 మంది ఇందిరా కాంగ్రెస్ సభ్యులు ఉండగా, సమావేశాలు ముగిసే నాటికి అసంఖ్య 251 కు పెరిగింది. పార్టీ మార్పిడులను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, పలువురు ప్రతిపక్ష సభ్యులు అందోళనను వ్యక్తం చేశారు. అధికార పక్షంలో సభ్యులు పెరిగినట్లే ఆ పార్టీలో అసంతృప్తి వాదుల సంఖ్య కూడా పెరిగిందనే చెప్పాలి.

1980—81 సంవత్సరపు రాష్ట్ర బడ్జెటు

ద్రవ్య వినిమయ బిల్లులను గతంలో జారీ చేసిన అరి మెప్పులుస్తోన్న బిల్లులను ఈ సమావేశాలలో ఆమోదించడం జరిగింది. రాష్ట్ర శాసన సభ నుండి రాజ్యసభకు ఆరు స్థానాలకు ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలలో అయిదుగురు ఇందిరా కాంగ్రెస్ అభ్యర్థులు ఇందిరా కాంగ్రెసు బలపరచిన ఇండిపెండెంటు అభ్యర్థి విజయాన్ని సాధించారు.

గతంలో ప్రతి పక్షాల తరఫున పోటీ చేసి ఓడిపోతూనే ఎన్నికైన శ్రీ కె. ప్రభాకర రెడ్డి ఇందిరా కాంగ్రెసులో చేరడం వల్ల ఈ పదవిని ప్రతి పక్షవారికే అప్పగించి గతంలో నిర్ణయించడంవల్ల శ్రీ ప్రభాకరరెడ్డి ఈ పదవికి రాజీనామా చేసి, అధికార పక్ష అభ్యర్థిగా పోటీ చేసి తిరిగి ఎన్నికయ్యారు.

శాసన మండలి ఉపాధ్యక్షులుగా ఉన్న శ్రీ ముకాషిర్‌షా అధ్యక్షులుగా ఎన్నికై నందువల్ల ఉపాధ్యక్ష పదవికి ఇందిరా కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ కె. కేశవరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

శాసనసభల ప్రజల సమస్యలను వివరించేందుకు, సభలో ప్రతిపాదించిన పద్దులపై చర్చించేందుకు అనుమతి ఇవ్వనందుకు కొందరు సభ్యులు అసంతృప్తిని వ్యక్త పరిచారు.

మొక్క బడిన తరగతులు, పారిజన, గిరిజన సంక్షేమ పద్దులపై జరిగిన చర్చల అధికార పక్ష సభ్యుడు శ్రీ బి. వెంకటేశ్వరరావు పాల్గొంటూ, అధికార పక్ష సభ్యునిగా ఆ పద్దులను బలపరచవలసి వచ్చినందుకు విచారిస్తున్నామన్నారు.

శ్రీకాకుళం జిల్లాలో బలహీన వర్గాలకు నిర్మించిన గృహాల విషయంలో అవకతవకలు జరిగాయనీ, విచారణాసంఘాన్ని నియమిస్తే నిరూపిస్తా, గట్టపనీ, లేనిపక్షంలో శాసన సభ సభ్యత్వానికి రాజీనామా ఇవ్వడమేగాక రాజకీయాలనుండి విరమించుకుంటా పక్షాన కాంగ్రెస్ సభ్యుడు శ్రీ పైడి శ్రీరామమూర్తి సవాల్ చేశారు. ఈ గృహాల నిర్మాణంలో జరిగిన అవకతవకలను, జిల్లా అధికారుల ప్రవర్తనను కూడా అధికార పక్ష సభ్యుడు శ్రీ పి. పెద్ద శ్యామలరావు కూడ విమర్శించారు.

ఒక సందర్భంలో హోంశాఖ మంత్రి, ఇందిరా కాంగ్రెస్ సభ్యుడు శ్రీ రుద్రరాజు రామలింగరాజు మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో అవినీతి లేదని ఒక్కరైనా చెప్పగలరా అని ప్రశ్నించారు.

బలహీన వర్గాల సంక్షేమాన్ని గూర్చి ప్రభుత్వం వాగ్దానాలు చేయడమే తప్ప ఆచరణలో సఫలం అంతగా లేదని, మొక్క బడిన తరగతుల సభ్యులు అమోదించిన తీర్మానాలను ప్రభుత్వం అమలు పరచడం లేదనీ, రిజర్వేషన్లు అమలులో లోపాలు జరుగుతున్నాయనీ అధికార, ప్రతిపక్ష సభ్యులు తీవ్రంగా విమర్శించారు.

ఇటీవల లోక్‌సభకు జరిగిన ఎన్నికలలో విధుల సమస్యను మంత్రులు, ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరించడం జరిగిందనీ, అందువల్లనే వ్యాపారులు ధరలను విపరీతంగా పెంచి వేశారనీ, ధరలను అదుపు చేయడంలో ప్రభుత్వం విఫలమైందనీ అనేకమంది సభ్యులు విమర్శించారు.

సాధారణ పరిపాలన శాఖ పద్దుపై జరిగిన చర్చలో జనతాపార్టీ సభ్యుడు శ్రీ ఎం. వెంకయ్యనాయుడు పాల్గొంటూ, ధరలను అదుపులో పెట్టడంలో, శాంతి భద్రతల పరిరక్షణలో నిత్యావసర వస్తువులను ప్రజలకు అందజేయడంలో, ప్రజలకు ముఖ్యంగా గిరిజనులకు రక్షణ కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైనందున డా. చెన్నారెడి ప్రాయకత్వంలోని ప్రభుత్వం అధికారంలో కొనసాగేనైతిక హక్కు కోల్పోయిందనీ, కనుక ప్రభుత్వం వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

సాధారణ పరిపాలనశాఖ పద్దుపై జరిగిన చర్చకు ముఖ్యమంత్రి డా. కొణిజేటి రోశయ్య సమాధానమిస్తూ, శ్రీమతి ఇందిరా గాంధి నాయకత్వంలో తాము అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్నామనీ, అమె యే నిర్ణయం తీసుకున్నా దానికి అనుగుణంగా పోయే బాధ్యత మాదేనని అన్నారు. తాము క్రమశిక్షణనీ, పరిపక్వ క్రమశిక్షణ కాపాడేందుకు కృషి చేస్తామని ముఖ్యమంత్రి అన్నారు.

ప్రతి పద్దుపై జరిగిన చర్చకు సంబంధిత శాఖల మంత్రులు సమాధానాలిచ్చిన అనంతరం అనేకమంది సభ్యులు వివరణలు అడగడం సర్వసాధారణమైన విషయం. అయితే సాధారణ పరిపాలనశాఖ, ఇతరపద్దులపై జరిగిన చర్చకు ముఖ్యమంత్రి సమాధానం వివరిలు పైవిధంగా మాట్లాడడంతో ఏ ఒక్క సభ్యుడు వివరణలు అడగక పోవడం గమనార్హం.

ప్రభుత్వం చేపట్టిన గ్రామ గ్రామానికి బస్, ఇంటింటికీ బల్బు, ఇంటింటికీ జర్రె పథకాల అమలుకు కూడా ఉభయ సభలలో అధికార, ప్రతిపక్ష సభ్యులు వివర్శించారు.

—ఆంధ్రపత్రిక ప్రతినిధి

దినఫలం

5-4-80 శనివారం

శక సం. 1902 చైత్రం — 16

మేషం— మీరు వ్యాపారంచేస్తే అనుకూలత గలదు. పత్రికా ప్రకటన, గ్రంథ కర్తృత్వములో ప్రవేశమంటే అదాయంగల దినం. వ్యాపారలోపం లేదు. ఉద్యోగ వృత్తులలో అనుకూలత గలదు.

వృషభం— మీ మన్నాదరించేవారు, హితం కోరినవారు, మీ కష్టములో పాలుపంచుకునే వారు యిల్లు చేరుతారు. గృహ విషయంలో పరిషిరపడ్డతులు చెబుతారు. శుభకార్యాలోచన లుండగలవు. వ్యాపారలోపం లేదు. ఉద్యోగలోపం రాదు.

మిధునం— వృత్తిలో వికాసముంటుంది. ఉద్యోగంలో అధికారుల ఆదరవకు తగిన గ్రహసితి గలదు. కష్ట చేయండి. సూత్రవిషయాలలో అనుకూలత కనిపిస్తుంది. సాహసంతో చేసే పనులు బాగుంటాయి.

కర్కాటకం— రాజకీయంగా మీకు అనుకూల దినం. దూర ప్రయాణం బంధువుల కోసమై నెరవేర్చగలరు. ఆర్థికంగా అనుకూల దినం. కార్యాలలో విజయం సాధింప వస్తుంది. ఆరోగ్య లోపం లేదు. గలరు. మిత్రవర్గ సహకారం అందుకోండి.

సింహం— ఆరోగ్య లోపం కనిపిస్తుంది. మీ వ్యాపారం విస్తరించే ప్రయత్నాలు చేయండి. క్రీడారంగంలో ఆసుకున్న స్థాయి వందుకో గలరు. మిత్ర సహాయం పొందగలరు

కన్య— దినఫలం ఉత్తమం. వ్యాపారంలో గాని, ఉద్యోగంలోగాని, మీకు అనుకూలమైన వృత్తిలోగాని మేలు పనుకూడగలదు. సూక్ష్మంగా ఏదో బాధతో యిబ్బంది పడుతూనే ఉంటారు.

తుల— వ్యవసాయ రంగంలో భారీ యత్నాన్ని మార్పులుచేయ సంకల్పిస్తారు. ఉత్తరాల మూలాన ముఖ్య విషయాలు గ్రహిస్తారు. ఒకవేళ ప్రయాణం చేయవలసి వస్తుంది. ఆరోగ్య లోపం లేదు.

వృశ్చికం— ఇతరులకు మేలు చేయగలరు. ఎత్తుకుంటే ముఖ్య కార్యాలు సఫలమవుతాయి. ఆరోగ్య లోపం లేదు.

ధనుస్సు— వస్తువులు పోతాయేమో! జాగ్రత్త. వ్యాపారంలో యిబ్బంది లేదు. వాతావరణ క్రత్తవిషయాలు తెలియక గలరు. పత్రికా, సభాగవురవం సంభవమయ్యే దినం.

మకరం—ఆదరించేవారు రంగారు. అనుకూలత మీ వృత్తిలో ఉద్యోగంలో సంభవించే దినం. శుభకార్యాలోచనలకు అనుకూల దినం. ధనాదాయం అప్రయత్నంగా సంభవించగలదు.

కుంభం—మిత్రసహాయం, బంధు వర్గీయుల అనుకూలత, వ్యాపారానుకూలత, ఉద్యోగంలో సూతనపదవాశాలు, పత్రికా గౌరవం, క్రీడారంగంలో వాలామందికి అనుకూలతగల దినం.

మీనం—అనవసరపు గొడవ లుండగలవు. మాటలో పొరబాటు దొరగలవు. వాదన సమాదం ఉంటుందేమో! బాలామందికి స్త్రీవలన యిబ్బందులు రాగలవు. అదిగ్రహచార అనుకూల. ఆరోగ్యలోపం లేదు.

విగ్నాన కోటనత్యరంగయ్యశాస్త్రి

ఐ. డి. ఎల్. కెమికల్స్ కార్మిక సంఘాధ్యక్షుడు దూగా శాసనసభ్యుడు శ్రీ పి. జనార్దనరెడి ఎన్నికయ్యారు.

హైదరాబాద్ టి.వి.

శనివారం 5-4-80

ఫార్ బిగినర్స్ లేదేకో హిందీ చిత్రం. నటీనటులు—మనోజ్‌కుమార్, ఆశాపరేక్.

లేఖలు

కార్మిక సంబంధాలు

అర్యా,ఈ నెల 21వ తారీకున మన ఆంధ్రపత్రిక దిన పత్రికనందు ప్రచురించబడిన "పారిశ్రామిక సంబంధాలు — యాజమాని దృక్పథం" అనే చక్కటి వ్యాసం నాబోటి వారిని మెప్పుల చేసింది. రచయిత శ్రీ ఆలూరి సుభాష్‌బాబు, సులభ శైలిలో,గంభీరమైన శాస్త్రాన్ని, నన్ను సత్యాలను వెల్లడించారు.

ఆధార శక్తితమైన అవసమ్యలావాలను పాఠకులకు సహేతుకమైనవి. సాంఘిక, నైతిక విలువలు నన్నగిలడం, రాజకీయ అస్థిరత, డబ్బు దాహం హెచ్చరిలగుతవి, ఈవాటి పరిస్థితులకు ప్రధాన కారణాలు.

కార్మికులకు శ్రమకు దగ్గ ఫలితంగానీ, మిగిన చేతనంగానీ అటు ప్రయివేటుపారిశ్రామిక అధికారులుగానీ, ప్రభుత్వ సంస్థాధికారులు గానీ ఇవ్వటం లేదనేది తిరుగు లేని సత్యం. ఈ సత్యాన్ని శ్రీ సుభాష్‌గారు, చక్కటి పట్టికలతో, సంఖ్యలతో నిరూపించారు. వారన్నట్టు కార్మికుని శ్రమ బజారులో అభ్యర్థియ్యే ఒక వస్తువుగా యజమాని భావించినంత కాలం కార్మికుల—యాజమాని సంబంధాలో మార్పు రాజాలదు.

పారిశ్రామిక యజమానులు గారువిందిగింజలా భావించడం మానుకోవాలి. అందరం కలసి, పరస్పరావగాహనతో దేశ ప్రగతికి పాటుపడాలి. రచయితగార్కి నా తరఫున, మా యజమానిదృక్పథాన్ తరఫున ధన్యవాదాలు తెలుపగోరుతున్నాము. అప్పుడప్పుడు మీరిలాంటి వ్యాసాలు ప్రచురించాలని కోరతున్నాను.

పి. దేశింగరాజు, జనరల్ సెక్రటరీ, ఆ. మ. శ్రే. కా. సం. విజయవాడ.

శాయకమే కైలాసము

అర్యా, ఫిబ్రవరి 14, మార్చి 4. 29 ఆంధ్రపత్రిక యందు "కాయకమే కైలాసమనెనా" అను వ్యాసంపై లేఖలు ప్రతిలేఖలు సుదీర్ఘాంతముతోగూడి ప్రచురితమగుట ఒక విశేషమని .... పఠితలకు అందుబాటులోనిదే అంశం మా కొద్ది!... ఆవాక్యమనెనాలేదా అనమాన ప్రమాణ నిర్ధారణల వలన ఖనవేశ్వరునకు అర్థాపాదన వలనకలిగేనష్టమేమీ లేదు .. అయినా ఆ లేఖా శిల్పికలు మనాడు లేఖపై నేనికి ఖచ్చితంగా వ్రాయాలను ఖా పోట్యగలదే ఖది వ్రాసాను.

"కాయక మనకాయ కంటె నదని తెల్పుట
: కాయమునకు లంబిక
యనమముండి సాగు దాని వృత్తి వంత
నంబు కలుకజేయవద్ద కైలాసపే గదా
నరయనీ (క్రమముగ) నమరనాథ ..అను
చందము ఆ వ్యాక్యమానందర్థములు సూచర్థించవచ్చును. ఇట్లు ఖనవేశ్వరుని వ్యాక్యము "కాయకమే కైలాసము"అను అనే వాడ్మయ తెలుగూర అతడి మాతృ భాషవుదంలో 'కాయకవే కైలాస' కలదు. నాన ముఖ్య మంత్రి వారి ఆ వాక్యమునకు [illegible] కార్మికుడు" గౌర వార్థముగ లోకి కార్మికమనను సరిపోతాయింది. అధ్యాత్మికంగా తగును కాయకమనగా కుంలము, శరీరము [పరిణామ ప్రమాణమైనది] కాయకమనే, కాయక వసనాపదుడు శరీర సంబంధమగ వసనతో బుద్ధాపాంకారాది సమాహారమునకలుగునిపాయపురుషుడు శెంటు ఒకటి అల్పానందం మరొకటి పరమానందం,బ్రహ్మానందదాయకము, పదే కైలాసము స్థిరమైన ఆనందము లోకి కార్మికమన "కైకరము, లాపమ"లయ బద్ధంగా సాగు నడత. . శరీర సంబంధమైన కరము దాని నడక అనాకర్మనిర్వహణలో పల భోక్త్యములోనునియామనిగ్రహములు కలుగుటచే, కైలాసము—శుద్ధ వికాసము...సంశయాత్మక రహితమైన యారక ఆనందము కైలాసము స్థిరమైనదే గదా,... నిజ్ఞ లౌకిక పారలౌకి కార్మమునందనకి తరుణోపాయం సూచించు అర్థమునకి గోచరింపజేయుని వాక్యము....బసవేశ్వరుని అర్థవచనములు పటించనవుడు ఆ వాక్యము అదిఅతడిదేనను పూపా అనత్వం అనిలపలేము—దానిచేపత్వము సనకుభంగము కూడా వాటిల్లదు—

గాధిరాజు పాల్మూరు,4.11.6, పాను కూన్ మందిరం,పోలీస్ స్టేషన్ రోడ్, మహబూబ్ నగరము—509001.

నీటి కొరత

అయ్యా, మేము మంచినీరుత్రాగుటకు నీరు ఎప్పట దొరకక కాకులపలె కారాడుచున్నాము. మేము మంచినీరు గురించి 2 కి. మీటర్లదూరము వెళ్ళి మంచినీరు తెచ్చుకొనుచున్నాం ఎదరువాలుకలకి4కి.మీ. దూరం వాడు నీరు కొరకు 3 కి. మీటరు దూరము వెళ్ళివారు నీరు తెచ్చుకొనుచున్నారు. ఎదరువాలుకలని 2 కి. మీటర్లు వేసము ఉదయమునే లేచి భోజనము కొరకు ఎత్తుకుకొనవలసినదినీళ్ళు కొరకు ఎత్తుకుకొనవలసి వస్తున్నది.

ఇరాన్‌కు అమెరికా పైఖరి వివరణకు కార్టర్ నిరాకరణ

వాషింగన్, ఏప్రిల్ 4.

లహాన్‌లోని అమెరికన్ బందీలను విడ్చారుల అదీనంలోనే ఉంచడం ఎలుగంటి పరిణామాలకు దారి తీస్తుందో బాగా ఆలోచించాలని అమెరికా అధ్యక్షుడు శ్రీ జిమ్మీ కార్టర్ ఇరాన్‌ను హెచ్చరించారు.

అధ్యక్ష భవనం ప్రతినిధి చేసిన అధికార ప్రకటనలో ఈ విషయం వెల్లడైంది.

శ్రీ కార్టర్ ఈ పైఖరిని వివరించాలని ఇరాన్‌ను కోరుతున్నట్టు ఆయన అన్నారు. ఇరాన్ విడ్చవమందరికీ క్షమాపణ చెప్పాలని శ్రీ కార్టర్ ఫోన్‌లో ఇప్పుడు తెలుసుకు దానికి విలేకరులు అడిగిన ప్రశ్న లన్నింటినీ ఆయన దాటవేశారు.

శ్రీ కార్టర్ ఈ ప్రకటనలో ఇరాన్ విడ్చవమందరికీ క్షమాపణ చెప్పాలని కోరుతున్నారని, అమెరికా వాదం ఏమిటో స్పష్టంగా ప్రకటించ బడిందని ఈ ప్రకటన తెల్పింది.

ఇరాన్ అధికారులు తమ నిర్ణయం తీసుకునే లోగా అమెరికా దాన్ని గ్రహించి పరిశీలించి, పరిస్థితి ఎలుగంటి పరిణామాలకు దారి తీస్తుందో దాని అంతరాలన్నీ పూర్తిగా అరికట్టే చేయడానికి తాము ఆలోచిస్తున్నట్టు కూడా ప్రకటనలో తెల్పబడింది.

శ్రీ కార్టర్ ఈ ప్రకటనను చదివి వినిపించారు. ఇంతకుమించి చెప్పడానికేమీ లేదని ఆయన అన్నారు. ఇరాన్ విడ్చవమందరికీ విడ్చవివరణను శ్రీ కార్టర్ ఫోన్‌లో ఇప్పుడు తెలుసుకు దానికి విలేకరులు అడిగిన ప్రశ్న లన్నింటినీ ఆయన దాటవేశారు.

మైనరు బాలిక తల్లికే అధీనం: హైకోర్టు ఉత్తర్వు

బొంబాయి, ఏప్రిల్ 4:

వరకట్న ఆత్మహత్యల కేంద్రంలో వున్న మైనరు బాలిక తండ్రి అమె తల్లి మరియు బంధువుకే అప్పగించాలని హైకోర్టు ఆదేశించింది. అయితే ఆ పిల్లకు వైద్యపరీక్ష అవసరమైనదని తల్లి నుంచి విడిగా తీసుకోవాలని సూచించింది.

త్రిమూర్తి సెకండ్ క్లాస్ మేజిస్ట్రేటు ఎదుట వెంకటాపురి అ భర్తమ్మాయిని ఏ జరుపరచాలని న్యాయమూర్తి కుమారి ఏ. జానకి ఆమ్మ ఉత్తర్వు చేశారు.

అయ్యప్పన్ అనే వ్యక్తి ఆ పిల్లను ఇది వరలో అపహరించినట్లు ఆరోపించబడింది. ఆ ఇద్దరినీ అరెస్టు చేశారు. కాని తల్లితో వెళ్లడానికి ఆ బాలిక నిరాకరించింది. మరియు కుటుంబ ఏర్పాటు చేసుకున్నది. బాలిక శ్రేయస్సు దృష్ట్యా తల్లికే అప్పగించాలని హైకోర్టు భావించింది.

కరీంనగర్ జిల్లాలో గాస్ట్రో వ్యాధితో 65 మంది మృతి: నివారణ చర్యలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 4.

కరీంనగర్ జిల్లాలో ఉధృతంగా వ్యాపిస్తున్న గాస్ట్రో వ్యాధి వల్ల ఇప్పటి వరకు 65 మంది మరణించినట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖామంత్రి శ్రీ వి. మదన్ మోహన్ తెలియజేశారు.

శ్రీ మదన్ మోహన్ తమ శాసనసభ్యులు సచివాలయంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, కరీంనగర్ జిల్లాలోని సిరిపల్లి, సిరిసిల్ల, కరీంనగర్, వేములవాడ ప్రాంతాల్లో సుమారు 316 మందికి ఉదరకోశ వ్యాధిగా, 65 మంది మరణించారని, మరణించిన వారిలో పురుషులు, స్త్రీలు, పిల్లలు ఎక్కువగా ఉన్నారని చెప్పారు. మరణించిన వారిలో ఎక్కువమంది పిల్లలు కులానికి చెందిన వారన్నారు.

వేములవాడ దేవస్థానం గల గుండం లోని జలకాలువ్యం గూర్చి తాము జిల్లాలో పర్యటించినప్పుడు జిల్లా అధికారులతో చర్చలు జరిపామనీ, ఆ గుండంలో స్నానం చేసినవారికి ఈ వ్యాధి సోకిందని మంత్రి తెలిపారు. చనిపోయిన వారిలో బ గా పేదవారు, భిక్షకులు ఉన్నారని ఆయన అన్నారు.

జిల్లాకు ఉదర కోశవ్యాధి వ్యాపించినట్లు సమాచారం అందగానే, వైద్య, ఆరోగ్య శాఖ ప్రాంతీయ డైరెక్టరు, అదనపు డైరెక్టరును ఆ జిల్లాకు పంపడం జరిగిందనీ, ఈ వ్యాధికి సంబంధించిన కరపత్రాలను గ్రామాలలో పంచి పెట్టించామనీ, గ్రామాలలో దండోరా వేయించామని శ్రీ మదన్‌మోహన్ చెప్పారు. బావులలో క్లోరిన్ చల్లడం జరిగిందనీ, ఈ వ్యాధి సోకిన గ్రామాలలో వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమం చేపట బడిందని ఆయన వివరించారు.

వేములవాడ దేవస్థానం గుండం లోని నీటిని పూర్తిగా తీసివేయడం జరిగిందనీ, దేవస్థానాన్ని కూడా ప్రస్తుతం మూసివేశారని మంత్రి చెప్పారు. అనంతరం గుడి చుట్టు ప్రక్కల ప్రజలకు ఉచితంగా వైద్య కార్యక్రమం కొనసాగిస్తున్నారు.

కొత్త గోదావరి బావులను పెద్దఎత్తున త్రవ్వడానికి ఈసారి గుండంలోని రకరకాల చెట్టు నీరు గుండంలోని నీరు ద్వారా వచ్చుటకు గాను ఇంజనీరింగ్ శాఖ ద్వారా పంపులు, కుళాయిలు, రక్షిత నీటి పథకాలు నిర్మాణం, దేవస్థానం నిధులతో పెద్ద అనుపత్రి నిర్మాణం చేపట్టేందుకు శాశ్వత కార్యక్రమాలను చేపట్టేందుకు దస్త్రాలు, భవనాలు, పంచాయతీరాజ్, దేవాదాయ, వైద్య, ఆరోగ్య, తదితర శాఖల అధికారులతో ఒక సమావేశాన్ని జరిపి, ఒక సమన్వయ సంఘాన్ని ఏర్పాటు చేయనున్నట్లు కార్యక్రమాలు అదే శీఘ్రంగా జరిగిందని మంత్రి చెప్పారు.

అగ్ని ప్రమాదంలో ఆరుగురి మృతి

గువాహతి, ఏప్రిల్ 4:

ఈరోజు తెల్లవారు జాము 2.45 గంటలకు ఎగువ అస్సాంలోని పారిశ్రామిక పట్టణం టింగుపియాలో ఘోరమైన అగ్నిప్రమాదం సంభవించి ఆరుగురు కార్మికులు మరణించారు.

అస్సాం ప్రభుత్వ రవాణా సంస్థ బస్ సేవలు నిమిత్తంలోని ఒక టీ అంగడిలో ప్రారంభమైనట్టు అనుమానిస్తున్నారు. ఇటీ అధికార వర్గాల వారు ఈ విధ్వంసాన్ని తెలియజేశారు. ఈ అగ్ని ప్రమాదంలో ఆరు గుడిసెలు తగులబడిపోయాయి.

అస్సాం ప్రభుత్వం హెచ్చరిక ఖాతరు చేయకుండా పికెటింగ్

ధాంగ్‌కు అంత్యక్రియలు

హనోయ్, ఏప్రిల్ 4:

వియత్నాం అధ్యక్షుడు కీ. శ్రీ. టాన్‌డక్ ధాంగ్‌ను నేడిక్కడ అధికార లాంఛనాలతో సమాధి చేశారు. అయిన అంత్యక్రియలకు ప్రముఖ వియత్నామీజు నాయకులు హాజరయ్యారు.

శ్రీ ధాంగ్ అదివారంనాడు గుండెపోటుతో మరణించారు. ఆయన వయస్సు 92 సంవత్సరాలు. హనోయ్‌కి తూర్పు దిశలో 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న జాతీయ మాయ్ డిచ్ స్మశాన వాటికలో ఆయనను సమాధి చేశారు.

హనోయ్‌లో కెల్లా పెద్దదైన బాదిన్ స్క్వేర్‌లో ఆయనకు అంత్యక్రియలు జరుపబడ్డాయి.

గువుహతి, ఏప్రిల్ 4.

చమురు సరఫరాల వద్ద పికెటింగ్ వెంటనే ఉపసంహరించకపోతే ప్రభుత్వం ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టాన్ని ప్రయోగిస్తుందని అస్సాం ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. ఎస్. పరమేశ్వరన్ చేసిన హెచ్చరికను లక్ష్య పెటవద్దని అఖిల గువుహతి విద్యార్థుల సంఘం రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

సంఘం ఒక ప్రకటన చేస్తూ ప్రధాన కార్యదర్శి ఇలా హెచ్చరించడం దురదృష్టకరమైన విషయమని, ప్రజలు అధికసంఖ్యలో పికెటింగ్‌లో పాల్గొనాలని కోరింది.

పరిస్థితి ప్రశాంతంగా ఉన్నప్పటికీ ప్రభుత్వం గువుహతిలోని అనేక విద్యాసంస్థలను ఇతర పబ్లిక్ హాల్స్‌ను పి. ఆర్. పి. శిథిలాలుగా మార్చిందని, పైన్యాన్ని, పి. ఆర్. పి. బలాలను పెద్ద సంఖ్యలో రప్పించి ప్రజలలో భయోత్పాతాన్ని కలిగించిందని సంఘం తెల్పింది.

ఇదిలా ఉండగా అస్సాంలోని విదేశీయులను గుర్తించడం పూర్తయ్యేంతవరకు జనాభా లెక్కలు తయారు చేసే పనిలో పాల్గొనరాదని అఖిల అస్సాం కర్మచారి పరిషత్ తీసుకున్న నిర్ణయం పట్ల అఖిల అస్సాం విద్యార్థుల సంఘం హర్షాన్ని ప్రకటించింది.

అస్సాం ప్రయోజనాలపై దెబ్బ తీయడానికి, రాజ్యాంగంలని ఏర్పాట్లను ఉల్లంఘించడానికి సందేహించని ఉన్నతాధికారుల విషయంలో అప్రమత్తంగా ఉండటం అవసరమని ఈ సంఘం కొక్కి చెప్పింది.

సంఘం ప్రధానకార్యదర్శి శ్రీ భృగుకుమార్ ప్రభాన్ ఒక ప్రకటన చేస్తూ సాధారణ ప్రయోజనాలను పరిరక్షించడానికి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలలో లక్ష్యపెట్టాలని ఇక ముందు జరిగే నియామకాలను కనిపెట్టి చూస్తుండాలని రాష్ట్ర, రాష్ట్ర, కేంద్ర కర్మచారి పరిషత్‌లకు విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రంలో బి. డి. ఒ., ఎస్. డి. ఒ., డిప్యూటీ కమీషనరు కార్యాలయాల ఎదుట గురువారం నాడు తిరిగి మూకుమ్మడి సత్యాగ్రహం సాగింది. చేలాది స్త్రీలు, పురుషులు, పిల్లలు పాల్గొన్నారు. కచార్ జిల్లా మినహా తతిమా రాష్ట్ర మంత్ జరిగింది. ఎలాంటి సంఘటనలూ జరిగినట్లు వార్తలేవీ అందలేదు.

అఖిల అస్సాం విద్యార్థి యూనియన్, గణ సంగ్రామ్ పరిషత్ పిలుపు మేరకు ఈ సత్యాగ్రహం ప్రశాంతంగా జరిగింది.

పెర్కొలేషన్‌కు లైసెన్సులు లేని పందులను చంపే హక్కు

హైదరాబాదు, ఏప్రిల్ 4

లైసెన్సు లేకుండా వీధులో తిరిగే పందులను చంపడానికి మునిసిపల్ టీకు, హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషనుకు అధికారం వున్నదని హేర్కొంటూ, ఇన్ని సంవత్సరాలుగా పందుల స్వంత దారులు లైసెన్సు తీసుకునేలా చేయని మునిసిపల్ అధికారుల వైఖరిని ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు నిరసించింది.

మార్కాపురం, గుడివాడ, రాజమండ్రి, నిజామాబాద్ పట్టణాలలోనూ, హైదరాబాద్ నగరంలోను జిల్లాలలోను పందులను పెంచుతున్న పలువురు లైసెన్సు లేకుండా తిరిగే పందులను చంపి వేస్తామని హెచ్చరిస్తూ తరుకు అంద జేయబడిన నోటీసులను సవాలు చేస్తూ, రిట్ దరఖాస్తులను దాఖలు చేయగా, న్యాయమూర్తి శ్రీ ఎం. రామచంద్ర స్వామి, న్యాయమూర్తి శ్రీ పి. చిన్నకేవ రెడ్డిలతో కూడిన డివిజను బెంచి ఈ రిట్ దరఖాస్తులను కొట్టి వేసింది.

ఇటువంటి పందులు వీధులలో తిరుగుతూ వున్న పక్షంలో వాటిని చంపడం జరుగుతుందని అధికారులు ప్రజలకు తెలియ జేయవలసి వున్నదని హైకోర్టు పేర్కొన్నది.

పందుల స్వంత దారులు చాలమంది షెడ్యూలు తెగలు, షెడ్యూలు కులాలు, బలహీన వర్గాలకు చెందిన విరక రాష్ట్రమని ఏదీ ఒక అంటు వ్యాధి భయం ఏర్పడగానే అధికారులు పందులను చంపి వేస్తామని హెచ్చరిస్తూ తరుకు అంద జేయడమే కాకుండా పందులను పెంచుకునే వారు పెంపకం దారులు కాకపోతే వారికి నోటీసులు ఇవ్వడం సమంజసం కాదని న్యాయస్థానం అభిప్రాయ పడింది. ఇంత సరళంగా పందదారులు లైసెన్సు తీసుకోవాలని అధికారులు వత్తిడి చేయక పోవడం ఊరి చివర కరుణని వ్యాఖ్యానించింది.

పందుల కారణంగా మెదడువాపు వ్యాధి వ్యాపిస్తున్నట్టు! కనుగొనబడిన చర్యలు వాటిని చంపడం జరుగుతోందని అధికారులు తెలియ జేయవలసి వున్నదని హైకోర్టు పేర్కొన్నది.

పనిచేయని జనరేటర్లు

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి, హైదరాబాదు, ఏప్రిల్ 4.

రాష్ట్రంలోని ఎనిమిది వైద్య బోధనా ఆసుపత్రులలో ఏడు ఆసుపత్రులలోని జెనరేటర్లు చాలా కాలంగా నిరుపయోగంగా పడి ఉన్నాయి!

ఒక్క ఆసుపత్రిలో మాత్రమే జెనరేటరు పని చేస్తున్నట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖల మంత్రి శ్రీ పి. మదన్ మోహన్ చెప్పారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడినప్పుడు జెనరేటర్ సహాయంతో పెద పెద ఆపరేషన్లు, ఇతర అత్యవసర పనులను నిర్వహించడం జరుగుతుంది.

ఒక్కొక్క జెనరేటర్ సుమారు 1½ లక్షలతో కొనుగోలుచేయబడింది. ఈ జెనరేటర్లు నెలకొల్పేందుకు గదులను, రస్తాలు, భవనాలశాఖ నిర్మించ వలసి ఉన్నదని మంత్రి చెప్పారు. జెనరేటర్లు ఎంత కాలంగా నిరుపయోగంగా ఉన్నాయో మంత్రి ఇది మిచంగా చెప్పలేదు.

మిగతా జెనరేటర్లు త్వరలో పని చేయులవని మంత్రి చెప్పారు.

జంటనగరాలలో సినిమాలు

తెలుగు:— సంఘం చెక్కిన శిల్పాలు— అత. నిజం— సుదర్శన్ 70. బాటు రాటుక ఆంతా. కల్యా రాముడు— సర్వతి. నిండు మనుసులు— సంగం. ముగ్గురూ ముగ్గురే— సంధ్య 70. తిరుమెత్తిన సత్యం— బసంత్.

పటాన్‌చేరులో కంప్యూటర్ సామగ్రి ఉత్పత్తిచేసే ఫ్యాక్టరీ

హైదరాబాదు, ఏప్రిల్ 4

కంప్యూటరుకు కావలసిన సీపనరీ సామగ్రిని ఉత్పత్తి చేసే ఒక ఫ్యాక్టరీని ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి సంస్థ మెదక్ జిల్లా పటాన్‌చెరువులో త్వరలో నెలకొల్పనున్నది. దానికి రు. 28 లక్షలు ఖర్చవుతుంది.

సమితి రంగంలో ఏర్పాటయ్యే ఈ కర్మాగారంలో ఏ 25 కోట కాలులు, 21.6 కోట్ల అడుగుల మేర కనెక్షన్లు ఆపరేటర్లు ఏటు తయారవుతాయి.

దేశంలో కంప్యూటర్ సామగ్రి ఉత్పత్తి చేసే వంపలు 500 వున్నాయి. వీటిలో 300 ఆంధ్ర ప్రదేశ్‌లో వున్నాయి. అంధ్రప్రదేశ్‌లో ఇటువంటివి 52 వున్నాయి. వాటిలో ఎక్కువభాగం హైదరాబాదులో వున్నాయి. వాటిలో ఎక్కువ మంది ప్రక్కలా వున్నాయి.

మొత్తం 200 కోట పంచ్‌కార్డులు 100కోట కంటిన్యూస్ ఫారం పుట్ షీట్లు కావలసి వుండగా ఇందులో 75 శాతం మాత్రమే దేశంలో ఉత్పత్తి అవుతున్నది.

ప్రస్తుతం వెంకట్నాపల్లి కర్మాగారంలో ఉత్పత్తి అయ్యే సామగ్రి, ఆంధ్రప్రదేశ్, రమిళనాడు, కేరళ, కర్నాటక, మహారాష్ట్రలకు సరఫరా చేయబడుతుంది.

ఉత్పత్తికి కావలసిన మంచిపదార్థాలన్నీ దేశంలోనే దొరుకుతున్నాయి. యంత్రాల పరికరాలను తెప్పిస్తున్నారు.

యు. పి. దుర్భిక్ష ప్రాంతాలలో శ్రీమతి గాంధి పర్యటన

వారణాసి, ఏప్రిల్ 4

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఉత్తర ప్రదేశ్ అగ్రేసరు జిల్లాలలో దుర్భిక్షానికి గురైన ప్రాంతాలలో రెండు రోజులు పర్యటించడానికి ఈరోజు ఉదయం ఇక్కడికి వచ్చారు.

బబ్‌పూర్ విమానాశ్రయంలో ఆమెకు రాష్ట్ర గవర్నరు శ్రీ సి. పి. ఎన్. సింగ్, రాష్ట్ర కాంగ్రెస్ (ఐ) ఉపాధ్యక్షుడు శ్రీ లోక్ పతి త్రిపాఠి, తదితర పౌర నాయకులు, ఉన్నతాధికారులు స్వాగతమిచ్చారు.

ప్రధాని విమానం రాగానే యువజన కాంగ్రెస్ (ఐ) కార్యకర్తల బృందం 'ఇందిరా గాంధి జిందాబాద్ అంటూ నినాదాలు చేసింది.

విమానాశ్రయంలో పది నిమిషాలు ఉన్నాక శ్రీమతి గాంధి మిరాపూర్‌కు హెలికాప్టర్‌లో వెళ్ళారు. దుర్భిక్షానికి గురైన గ్రామాలను ఆమె సందర్శిస్తారు. అధికారులతో చర్చిస్తారు.

వింధ్యాచలిని గుడిని సందర్శించిన పిమ్మట ఆమె తిరిగి వారణాసి చేరుకుని రాష్ట్ర, జిల్లా అధికారుల సమావేశాన్ని జరుపుతారు.

ఇక ఆమె కార్యక్రమాలలో పత్రికా గోష్ఠి, విశ్వనాథ్, అన్నపూర్ణ ఆలయాల సందర్శన ఉన్నాయి.

రాత్రి ఇక్కడ గడిపి రేపు ఉదయం ఆమె తిరిగి ఢిల్లీ వెళ్ళిపోతారు.

—:o:—

హైదరాబాద్ మార్కెట్

హైదరాబాదు, ఏప్రిల్ 4 :

హైదరాబాద్ ఒయ్యార స్టంటాలకు

మొదటిరకం కిలిడి	రు.	230.00
రెండవరకం	రు.	225.00
మూడవరకం వనమాగి	రు.	225.00
నాలుగవరకం అక్కుపులు	రు.	180.00
కొరుగులు		
అత్తి	రు.	225.00
కర్పూరి	రు.	175.00
పల్లాలు		
పల్లాపూలు	రు.	135.00
కల్పుని	రు.	100.00
మొక్క జొన్న	రు.	120.00
అమందులు	రు.	260.00
రాగులు	రు.	100.00
నజలు	రు.	102.00
శెనగలు	రు.	270.00
కందులు	రు.	385.00
ఉలవలు	రు.	115.00
మిర్చి (లోకల్)	రు.	625.00
,, మేలురకం	రు.	625.00
పసుపుకొమ్ములు పొట్టిరకం		340.00
ఉల్లిపాయలు	రు.	42.00
బెల్లం:		
నాటెపల్లిగూడెం రకం	రు.	310.00
వీరాలంపండి కూరగాయలు		
ఆలుగడ్డలు	రు.	11.50
బెండకాయలు	రు.	14.00
టమోటాలు	రు.	4.00
పచ్చిమిర్చి	రు.	18.00
వంకాయలు	రు.	3.50
హోండా మార్కెటు		
ఆలుగడ్డలు	రు.	10.50
బటేటాలు	రు.	3.00
బెండకాయలు	రు.	9.00
వంకాయలు	రు.	7.00
పచ్చిమిర్చి	రు.	20.00

ఇం. కాం. పాలనలో పాలకులే లేరు: ఫెర్నాండెస్ విమర్శ

బెంగుళూరు, ఏప్రిల్ 4 :

జనతా పాలన సరిగా లేదనుకుంటే, కాంగ్రెస్ (ఐ) పాలనలో పాలకులే లేరని శ్రీ జార్జి ఫెర్నాండెస్ అన్నారు.

కర్నాటక పత్రికా విలేకరుల సంఘం ఏర్పాటు చేసిన "ఏ ఖరులతో ముఖాముఖి" కార్యక్రమంలో ప్రసంగిస్తూ, రక్షణ, పరిశ్రమలు, ఉక్కు, గనుల శాఖలకు మంత్రులే లేకపోవడాన్ని తాను వారికి కృతజ్ఞతగా అయిన ఉదహరించారు. ప్రధానాశ్రిత సంస్థ మంటూ ఏదీ లేకపోవడాన్ని కూడా ఆయన ఎత్తిచూపారు. హరిజనులు, బలహీనవర్గాల వారిపై అత్యాచారాలు పెరిగిపోవడం కూడా పాలకులు లేకపోవడానికి ఉదాహరణం అన్నారు.

శ్రీమతి గాంధి అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ దేశం నష్టపోతూ వస్తోంది. అయినప్పటికీ పరిపాలన భద్రతకు సంబంధించిన రక్షణ శాఖకు మంత్రినే నియమించలేదన్నారు.

గత మూడు నెలలలో హరిజనులు, బలహీన వర్గాలపై జరిగినన్ని అత్యాచారాలు గత 32 సంవత్సరాలలో అదేకాలంలో జరిగి ఉండలేదన్నారు. ఈ పరిస్థితి ఎదుర్కోడానికి ప్రజలకు అన్నీ ఏకం కావాలి అన్నారు. అయితే దురదృష్ట వశాత్తు ఆ పార్టీలన్నీ విడిపోయున్నాయని చెప్పారు.

లోక్‌దళ్ ఎన్నికల వ్యూహం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4:

ఆంధ్రప్రదేశ్, బీహార్, రాజస్థాన్, ఒరిస్సాలలో ప్రభుత్వాలను ఏర్పాటుచేసే దృష్టిలో రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు లోక్‌దళ్ వ్యూహం రూపొందించబడగలదు.

ఈ అంశాన్ని దృష్టిలో వుంచుకొని తమ పార్టీ యువత సెంట్రల్ పార్టీ పదాధికారులు గలదని పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సత్యేంద్ర సింగ్ ఇక్కడ జరిగిన ఒక పత్రికా గోష్ఠిలో గలదని ఆయన అన్నారు.

గూడూరు దేవాలయం విగ్రహాలు మద్రాసులో లభ్యం

మద్రాసు, ఏప్రిల్ 4:

రు. 5 లక్షలు చేసే వంపలో ఇవి వలు గూడూరులో సగరి పోలీసులు పట్టుకున్నారు. వాంపాడు స్టేషన్ పరిధిలో ఇవి దొరికాయి.

మిగతా ఈ గదిలోనూ ఆరు చేశారు. వారిలో ఒకరు సి. కాకుడు కాగా మిగిలిన ఇద్దరూ ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారు.

ఇవి 150—200 సంవత్సరాల నాటివి కాకుండానే పోలీసు కమీషనర్ శ్రీ వి. పి. రంగస్వామి తెలిపారు.

ఇందులో ఒకటి ఆంజనేయ విగ్రహం, మిగిలిన రెండూ దేవీ విగ్రహాలు.

వీటి 1978 లో ఆంధ్రప్రదేశ్, గూడూరు లాంటివాటిలో ఒక దేవాలయం నుండి దొంగిలించినవి! వారిని స్వాధీనం చేసి తెలియచేసినట్లు ఆయన అన్నారు.

గ్రామీణాభివృద్ధికి సరసింహం సూచనలు

వరంగల్, ఏప్రిల్ 4

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కమిటీ పంచాయితీ రాజ్ వ్యవస్థ ఏర్పాటుచేయడానికి పంచాయితీ సంఘాల రాష్ట్ర మండలి అధ్యక్షుడు శ్రీ సి. నరసింహం అన్నారు. ఈ మండలి ప్రారంభోత్సవ సమావేశంలో ఆయన ప్రసంగించారు.

గ్రామీణాభివృద్ధి పథకాలు త్వరగా అమలు జరిపేందుకు జిల్లా స్థాయిలో ప్రణాళిక అమలు సంఘాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు. ఇంజనీరింగ్ శాఖలో పాటు పంచాయితీరాజ్యం కూడా ఏర్పాటు చేయాలని కోరారు.

బీహారుపై అస్సాం ఆందోళన ప్రభావం

పాట్నా, ఏప్రిల్ 4:

అస్సాం ఆందోళన ప్రభావం బీహార్‌కు విపరీతంగా పరిణమించింది. బీహారీలు చాలా మంది అస్సాంలో పనిచేసి జీవిస్తుండటమే దానికి కారణం.

అస్సాంలో విదేశీయుల సమస్యపై ఆరంభమైన ఆందోళన అక్కడ భాషా అల్ప సంఖ్యకులపై అత్యాచారాలకు, మిగతా దేశానికి ఆర్థిక చిక్కులకు తెచ్చిపెట్టింది.

ఉజన కాంగ్రెస్ (ఐ) వాలంటీర్లు నిన్న పాట్నా జంక్షన్ వద్ద రైలుమార్గంమీద రైలు ఆపి అనేక రైళ్ల రాకపోకలకు ఆటంకం కలిగించారు. అస్సాం ఆందోళన ఉపసంహరించండి బీహారీలపై అత్యాచారాలు. మానండి, ఇందిరా గాంధి జిందాబాద్ అంటూ వారు నినాదాలు చేశారు. ఈ ఆందోళన ప్రారంభించి రైలు ఆపుకుంటుకు దిగిన వారిలో బీహార్ ప్రదేశ్ కాంగ్రెస్ సంస్థానా కార్యదర్శి శ్రీ సంజీవ రెడ్డి కూడా ఉన్నారు.

అస్సాం మెయిలు ఇంజనీ మీద అస్సాం ఆందోళన బంద్‌కరో అనే సిల్లు అక్షరాలు వ్రాశారు. పోస్టుపెట్టెలు తొలగించారు. రైలు పోయిమ్మని (బతిమాలడానికి వచ్చిన రైల్వే అధికారుల మాటలు వినిపించుకోలేదు. చివరికి పోలీసులు వారికి ఎచ్చరించి అక్కడనుంచి వంపించి వేశారు.

యువజన కాంగ్రెస్ (ఐ) ఎస్.ఎస్.యు (ఐ)వారు ఒక బహిరంగ సభ జరిపి 7వతేదీలగా అస్సాం ఆందోళనను విరమించక పోతే తాము అస్సాం దిగ్బంధానికి దిగగలమని తీర్మానించారు.

అసంతృప్తరంలో 'మా భూ మి' చిత్రంపై గోష్ఠి

అనంతపురం, ఏప్రిల్ 4 :

పట్టణంలోని లలితకళా పరిషత్‌లో 'మాభూమి' చిత్రంపై గోష్ఠి జరిగింది. శ్రీ శివరాం అధ్యక్షత వహించారు. ఈ చిత్రం దర్శకుడు శ్రీ గుప్తమోహన్, నిర్మాత శ్రీ రవీంద్రనాథ్, హీరో శ్రీ సాయినాథ్. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఫిలిం సొసైటీ కార్యదర్శి శ్రీ శ్రీరాములు, శ్రీ రామకృష్ణ రెడ్డి, శ్రీ రామదాసురెడ్డి, శ్రీ కాశీపతి మాట్లాడారు.

శ్రీ రవీంద్రనాథ్ ప్రసంగిస్తూ ఈ చిత్ర నిర్మాణానికి తాము పడ సాధకబాధకాలను వివరించారు. (స్వ. వి.)

ఐం. కాం. లో మార్పా చేరిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4:

రాజ్యసభ మాజీ ఉపాధ్యక్షుడు శ్రీ రామ్ నివాస్ మిర్ధా ఆర్స్ కాంగ్రెసుకు రాజీనామా యిచ్చి, కాంగ్రెస్ (ఐ) లో చేరారు.

శ్రీమతి ఇందిరాగాంధికి వ్రాసిన లేఖలో యువ నేత నాయకత్వంలో పుష్ట కాంగ్రెస్ (ఐ) దేశానికి ఏకైక రాజకీయపక్షమని, అది దేశ సమైక్యాన్ని సుస్థిరపరుస్తూ, పేదలకు, కార్మికులకు, రక్షిత కొనసాగడం లేదు. అందువల్ల దరిద్రాన్ని ఉపసంహరించాలని శ్రీమతి గాంధి విన్నవించారు.

అసెంబ్లీ రద్దుపై పిటిషన్ కొట్టివేత

లక్నో, ఏప్రిల్ 4:

గత ఫిబ్రవరి 17 వ తేదీన తొమ్మిది శాసనసభలను రద్దు చేస్తూ రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డి జారీచేసిన లక్షణాలను సవాలు చేస్తూ సెలు కొట్టు పిటిషన్‌ను అలహాబాదు హైకోర్టు లక్నో బెంచి నిన్న కొట్టివేసింది.

న్యాయమూర్తులు శ్రీ టి. ఎస్. మిశ్రా, శ్రీ కె. ఎన్. వర్మ దీనిపై విచారణ జరిపి తీర్పు చెప్పారు.

ఈ ఆదేశాలవల్ల పిటిషనరీకు ఎటువంటి పని కలుగకపోయినా, అందువల్ల దీనిని సవాలు చేసే అధికారంలేదని తీర్పులో పేర్కొన్నారు.

స్థానిక యువ న్యాయవాది శ్రీ పాత శంకర్ ఈ పిటిషన్ సెలు కున్నారు. దీనిలో భారత రాష్ట్రపతి ప్రతివాది.

అలహాబాదు, బొంబాయి హైకోర్టులు రెండు ఇలాంటి పిటిషన్‌లను మొదటే కొట్టివేశాయి. (ప. వ.)

గౌహతి హైకోర్టులో ఇందిరా గాంధి దావా ఉప సంహరణ

గువుహతి, ఏప్రిల్ 4

ఎమర్జెన్సీ అత్యాచారాల వివరాలు కారి వర్గంపై నిరుడు మే 30న హైకోర్టులో దావా వేసిన దరఖాస్తును శ్రీమతి ఇందిరా గాంధి ఉప సంహరించుకున్నారు. ప్రస్తుతం ఈ దావా కొనసాగించవలసి ప్రయోజనం వుండదని భావిస్తున్నందున ఉపసంహరణకు అమె న్యాయవాది శ్రీ అనిల్ రతన్ బర్కూరీ అనుమతి కోరగా న్యాయమూర్తి శ్రీ కె. ఎం. లహిరి అంగీకరించారు.

శ్రీ బలరాజ్ త్రిపాఠి అధ్యక్షతన ఈ అధికార వర్గాన్ని మాజీ పౌరులు ప్రభుత్వం ఇదివరలో ఏర్పాటు చేశారు. నిరుడు మే 30 వ తేదీ ఈ దావా వివరణ నిమిత్తం జరిపిన వుంది. అనంతరం ఆ అధికార వర్గం శ్రద్ధ పెట్టి సమర్పించవలసి ఉన్నదని తీర్పు చెప్పారు. (ప. వ.)

పారిశ్రామిక కార్మికులకు సబ్సిడీతో ఇళ్ళ నిర్మాణం

కర్నూలు, ఏప్రిల్ 4.

పారిశ్రామిక కార్మికులకు సబ్సిడీతో కూడిన గృహ నిర్మాణ పథకాన్ని అమలుపరచనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని కార్మిక మంత్రి శ్రీ బి. వెంకటస్వామి తెలిపారు. శనివారం 55 కి. మీ. దూరంలోని [illegible] లో రు. 4 లక్షల వ్యయంతో నమూనా గృహానికి శంకుస్థాపన చేస్తూ ఆయన పై విధంగా చెప్పారు. ఈ పథకం క్రింద ఈ భవన సముదాయం నిర్మించబడుతుందని, కార్మికులకు తక్కువ కిస్తీల పద్ధతిపై ఇళ్ళు కేటాయించబడతాయని ఆయన చెప్పారు.

పరిశ్రమల యజమానులు తమ ఉద్యోగులకు ఇళ్ళు నిర్మించాలని, రాష్ట్రంలో గృహ సమస్యను కొంతవరకు తీరాలని సలహా ఇచ్చారు. ఈ భవన సముదాయంలో 180 క్వార్టర్లు నిర్మించబడతాయని అంచనా వేసి ఆయన చెప్పారు. పామ్వెల్ సిమెంట్స్ ఉద్యోగుల యూనియన్ అధ్యక్షుడు శ్రీ ఇ. యోహాన్ రెడ్డి సభకు అధ్యక్షత వహించారు. తొలుత కార్మికశాఖ డి. రాజశేఖర స్వాగతం చెప్పారు.

వివిధ పరిశ్రమలకు వేతన సంఘాలు

కర్నూలు, ఏప్రిల్ 4.

జనపనార, బట్టలు, పొగాకు, చక్కెర పరిశ్రమలలో ఒకేవిధమైన వేతన వ్యవస్థ ఇతర సేవా నిబంధనలను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం వేతన సంఘాలను నియమించనున్నట్లు కార్మిక మంత్రి శ్రీ బి. వెంకటస్వామి ఇక్కడ విలేకరుల సమావేశంలో చెప్పారు. ఈ యేడాది 509 కార్మిక సంఘాలు నమోదు అయ్యాయని, 374 సంఘాలు రద్దు అయ్యాయని ఆయన చెప్పారు. 1978 లో కంటే 79 లో ప్యాకరీలలో ప్రమాదాల సంఖ్య తగ్గాయని ఆయన చెప్పారు. కార్మికశాఖ గట్టి చర్యలు తీసుకున్నందువల్ల ప్రమాదాల సంఖ్య తగ్గించగలిగారు. 1979 లక్షల మంది ఉద్యోగులకు ప్రమాదాలు సంభవించి 15.45 శాతంగా 78 లో 16.76 శాతమని ఆయన తెలిపారు. (స్వ. వి.)

సిద్దిపేటలో పోలీసు అవుట్ పోస్టు ఏర్పాటు

సిద్దిపేట, ఏప్రిల్ 4.

పట్టణంలోని మోచీవీధిలో నెలకొల్పిన పోలీసు అవుట్‌పోస్టు కు హైదరాబాదు రేంజి డిప్యూటీ పోలీసు ఇన్స్పెక్టర్ జనరల్ శ్రీ వి. భాస్కరరావు ప్రారంభోత్సవం చేశారు. ప్రస్తుతం పోలీసు అవుట్‌పోస్టులు నెలకొల్పరాదని ప్రభుత్వం నిర్ణయించిందని, కాని పురప్రజల ఒత్తిడివల్ల ఈ అవుట్‌పోస్టు పోలీసు స్టేషన్ అని ఆయన చెప్పారు. ఈ అవుట్ పోస్టు పోలీసు స్టేషన్ గా పనిచేయాలని ప్రజలు చేసిన విజ్ఞప్తిని ఉన్నత అధికారులతో సంప్రతిస్తానని ఆయన హామీ ఇచ్చారు.

మెదక్ జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ డి. పెద్దమూర్తి స్వాగతం చెప్పారు. శ్రీ బాల నరసయ్య మాట్లాడుతూ సిద్దిపేటలో పోలీసు సిబ్బందిని పెంచాలన్నారు. ధరిపాలక సంఘం మాజీ అధ్యక్షులు శ్రీ ఎస్. రామారావు, పి. పి. ఐ. నాయకులు శ్రీ సిరాజుద్దీన్, యువజన కాంగ్రెసు (ఐ) నాయకులు శ్రీ కె. గోపాల్ ప్రసంగించారు. పట్టణ కాంగ్రెసు (ఐ) అధ్యక్షులు శ్రీ సోహన్ లాల్ బల్దావా సభకు అధ్యక్షత వహించారు. పట్టణ డి. ఎస్. పి. శ్రీ పున్నారావు కృతజ్ఞతలు తెలిపారు. (స్వ. వి.)



న్యూఢిల్లీలో భగవాన్‌దాస్ రోడ్డులో నిర్మించిన ఆంధ్ర మహిళా సభ భవనం ప్రారంభోత్సవాన్ని శనివారం 26న ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ అంకితం చేశారు. శ్రీమతి పరోజిని నాయుడు విగ్రహాన్ని విద్యాశాఖ మంత్రి శ్రీ శంకరానంద్ ఆవిష్కరించారు. ఈ చిత్రంలో ఎడమ నుంచి డా. శ్రీమతి లక్ష్మీకుమారమ్మ, [illegible] మహిళా సభ అధ్యక్షురాలు వెదుకి నిర్మలమ్మ, శ్రీమతి పరోజిని నాయుడ్, శ్రీమతి ఇందిరాగాంధి, ఆగాఖాన్ తనయుడు, డా. శంకరానంద్.

అస్సాం ఆందోళనలో ఆర్. ఎస్. ఎస్. హస్తం: ఇందిర ఆరోపణ ఖండన

గుర్గాన్, ఏప్రిల్ 4.

అస్సాం ఆందోళనలో ఆర్. ఎస్. ఎస్. హస్తం ఉందన్న శ్రీమతిగాంధి ఆరోపణను ఆర్. ఎస్. ఎస్. ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ రాజేంద్రసింగ్ ఖండించారు.

అస్సాం సమస్య పరిష్కరించే సమయంలో 1951 లో సర్దార్ ఉధమ్ సింగ్ చాలకు గురూజీ శ్రీ మాధవ సదాశివ గోల్వాల్కర్ చేసిన హెచ్చరికను దృష్టిలో పెట్టుకోవాలన్నదాన్ని శ్రీ సింగ్ ఒక బహిరంగసభలో పునరుద్ఘాటించారు.

అస్సాంకు భారీ సంఖ్యలో విదేశీయుల వల్ల నివాసం యేర్పరుచుకోవడం వల్ల ప్రమాదం పరిణామాలు ఉత్పన్నం కాగలదని 1951 లో గురూజీ హెచ్చరించారు.

అమెరికా నుండి భారీఎత్తున పాకిస్తాన్ ఆయుధాలను సమకూర్చుకోవడం భారత దేశానికి ప్రమాదమని ఆయన అన్నారు.

రాజకీయ నాయకులు కేవలం పరిణామాలను విచ్ఛిన్నం చేయడం తప్ప పటిష్ట పరిష్కారం జోలికి, ఆర్. ఎస్. ఎస్. ఒక్కటే పటిష్టమైన దిశలో పయనిస్తున్నదని, అదీగాక ఇది ఒక సాంస్కృతిక సంస్థ అని ఆయన అన్నారు.

దేశంలో సభ్యత్వ సమస్య అనేది కేవలం నిరుపయోగం, నిరాధారమని అయినప్పటికీ ఆర్. ఎస్. ఎస్. కార్యనిర్వాహకులు యే రాజకీయపార్టీ పదవులూ కోరలేదని, ఆర్. ఎస్. ఎస్. ఏ రాజకీయపార్టీ ప్రముఖుడూ అధికారిగా లేరని ఆయన అన్నారు. (పి. స.)

116 గ్రామాల పోత బంగారం పట్టివేత

హైదరాబాదు, ఏప్రిల్ 4.

బంగారం కంట్రోల్ చట్టాన్ని అతిక్రమించడంకు సెంట్రల్ ఎక్సైజ్, బంగారం విభాగానికి చెందిన ప్రివెంటివ్ అధికారులు మార్చి 27న తేదీన సిద్దియంబర్ బజారు ప్రాంతంలో ఒక వ్యక్తి నుంచి 15 వేల రూపాయల విలువచేసే 116 గ్రాముల పోత బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాదు, కస్టమ్స్, సెంట్రల్ఎక్సైజ్ విభాగపు అసిస్టెంటు కలెక్టర్ శ్రీ కె. పార్థసారథి నాయకత్వాన ఈ దాడి నిర్వహించారు.

అఖిల భారత స్త్రీల మహాసభ నూతన భవనం ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4. అఖిలభారత మహిళల మహాసభ కొత్త భవనాన్ని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి మార్చి 26న ప్రారంభోత్సవం చేశారు.

న్యూఢిల్లీ భగవాన్‌దాస్‌రోడ్డు పై రు 2 కోట్ల ఖర్చుతో నిర్మించబడిన ఈ 8 అంతస్తుల భవనాన్ని ప్రధాని జాతికి అంకితంచేశారు.

ఈ భవనాల సముదాయంలో 400 మంది పని చేసుకునే స్త్రీలు, కార్యాలయాలు, కమిటీరూములు, గ్రంథాలయం, అధునాతన ఆడిటోరియంలు వుంటాయి. వీటికి మహిళా నాయకురాలు శ్రీ ఆగాఖాన్ 10 లక్షల రూపాయల విరాళమిచ్చారు.

ఈ భవనసముదాయప్రారంభోత్సవ సభలో శ్రీ ఆగాఖాన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బేగం ఆగాఖాన్ అఖిలభారత మహిళల మహాసభ 48వ సమావేశానికి ప్రారంభోత్సవం చేశారు. 2 వేలమంది ప్రేక్షకుల సమక్షంలో ప్రధాని శ్రీమతి గాంధి శ్రీమతి సరోజినీ నాయుడు విగ్రహాన్ని ఆవిష్కరించారు.

19, 20 తేదీలలో రాష్ట్ర యువ రచయితల ప్రథమ సమావేశం

హైదరాబాదు, ఏప్రిల్ 4.

ఆంధ్రప్రదేశ్ యువరచయితల ప్రథమ సమావేశం ఏప్రిల్ 19, 20 తేదీలలో ఇక్కడ జరుగుతుంది. విశ్వసాహితి ఆధ్వర్యాన ఈ సమావేశం జరుగుతుంది.

కోస్తా జిల్లాలో 1980-81 లో 700 గ్రామాలకు తపాలా సౌకర్యం

[ఆంధ్రప్రభ ప్రతినిధి]

విజయవాడ, ఏప్రిల్ 4. నెల్లూరు మినహా తక్కిన కోస్తా జిల్లాల ప్రాంతంలో ఈ ఏడాది దాదాపు 700 గ్రామాలకు అదనంగా తపాలా సౌకర్యం కల్పించనున్నట్లు తూర్పు ప్రాంతం తపాలా సర్కిలు డైరెక్టరు శ్రీ వి. సైదులు నేడిక్కడ వెల్లడించారు.

అధికార వికేంద్రీకరణ క్రింద తూర్పు ప్రాంతం కార్యాలయం ప్రారంభింపబడి నేటికి ఏడాది పూర్తి అయిన సందర్భంగా విలేకరులతో శ్రీ సైదులు మాట్లాడుతూ, గిరిజన బాగా వెనుకబడిన ప్రాంతాలలో 90 బ్రాంచి పోస్టాఫీసులు, గ్రామీణ ప్రాంతాలలో 60 బ్రాంచి పోస్టాఫీసులు, 360 ప్రాంతాలకు కవుంటర్ సర్వీసులు, పట్టణ ప్రాంతాలలో 185 పోస్టాఫీసులు ఏర్పాటు అవుతాయని వివరించారు.

తపాలా బట్వాడా పటిష్ఠంగా జరిపేందుకు మరో 400 మందిని ఎక్స్‌ట్రా డిపార్ట్‌మెంట్ ఏజెంట్లుగా నియమించగలమని ఆయన అన్నారు.

400 బ్రాంచి పోస్టాఫీసులకు సబ్‌ఆఫీసుల స్థాయి కల్పించబడుతుందని, 100 చోట్లకు సైకిలు సంచార తపాలా కార్యాలయాలు మంజూరు అవుతాయని ఆయన అన్నారు.

వీటిలో 10 విజయవాడ పట్టణంలో ఉంటాయి.

2500 తపాలా పెట్టెలు ఈ ఏడాది అదనంగా ఏర్పాటు చేస్తామని, వీరాల, బందరులో రాత్రి పోస్టాఫీసులు ఏర్పాటు అవుతాయని శ్రీ సైదులు చెప్పారు.

గుడివాడ, తెనాలి, ఆనకాపల్లి, వీరాల, తాడేపల్లిగూడెంలను పోస్టల్ డివిజన్‌లు చేసే ప్రతిపాదన ఉన్నదని ఆయన అన్నారు.

రాజోలు—రాజమండ్రి పట్టణాల మధ్య పెయిల్ మోటారు సర్వీసు ప్రారంభించే ప్రతిపాదన ఉన్నదని శ్రీ సైదులు తెలిపారు.

గత ఏడాది ఈ కోస్తా ప్రాంతంలో సాగిన అభివృద్ధిని వివరిస్తూ, 771 బ్రాంచి పోస్టాఫీసులకు సబ్‌ఆఫీసు స్థాయి కల్పించబడిందని, దానివలన ఆ కార్యాలయాల ద్వారా రెండు గంటలు అదనంగా తపాలా సేవలు పెంచబడినాయని ఆయన అన్నారు.

గత ఏడాదిలో హెడ్‌పోస్టాఫీసుల సంఖ్య 23 నుంచి 36కి, డిపార్ట్‌మెంటల్ సబ్ ఆఫీసుల సంఖ్య 846 నుంచి 969కి, ఎక్స్‌ట్రా డిపార్ట్‌మెంటల్ సబ్‌ఆఫీసులు 242 నుంచి 1043కి, గిరిజన ప్రాంతాల్లో బ్రాంచి పోస్టాఫీసులు 350 నుంచి 555కి, రాత్రి పోస్టాఫీసుల సంఖ్య 5 నుంచి 14కి, కవుంటర్ సర్వీసు సదుపాయాలు కల్పించబడిన ప్రాంతాలు 2032 నుంచి 2641కి, తపాలా పెట్టెల సంఖ్య 15367 నుంచి 18202కి, పోస్టల్ డివిజన్ సంఖ్య 18 నుంచి 19కి, సబ్‌డివిజన్ల సంఖ్య 56 నుంచి 72కి పెరిగాయని శ్రీ సైదులు తెలియజేశారు.

205 గిరిజన, బాగా వెనుకబడిన ప్రాంతాలు సహా 371 కొత్త బ్రాంచి పోస్టాఫీసులు ఏర్పడ్డాయని, 974 గ్రామాలకు అదనంగా తపాలా సౌకర్యం కలిగిందని, మొత్తం పేద పల్లెలుగు లక్షకుపైగా అదనంగా తపాలా సౌకర్యం పొందారని ఆయన చెప్పారు.

గత ఏప్రిల్ నాటికి ప్రతి 1852 మందికి ఒక కార్యాలయం ఉండగా, ఇప్పుడు ప్రతి 1103 మందికి ఒక కార్యాలయం ఇండియా బాటులో ఉంటున్నదని ఆయన అన్నారు.

వాల్తేరు రైల్వేస్టేషన్, కొత్తపేట, జంగారెడ్డిగూడెం, నూజివీడు, జగ్గయ్యపేట, కందుకూరు, అద్దంకిలో హెడ్ పోస్టాఫీసులు ఏర్పాటు అవుతాయని, నర్సీపట్నం, జగ్గంపేట, చింతలపూడిలలో హెడ్‌పోస్టాఫీసులు పెట్టే విషయం పరిశీలనలో ఉన్నదని ఆయన అన్నారు.

మోటారువాహనాల సంకం ప్రస్తుతం 33 పోస్టాఫీసుల్లో తీసుకొంటున్నారని, చిన్న పట్టణాలు సహా మరో 103 చోట్లకు ఈ సౌకర్యం విస్తరించబడుతుందని ఆయన తెలిపారు.



వేద పండితులతో మాతృశ్రీ జిల్లెళ్ళమూడి అమ్మ

మానవుణ్ణి మాధవుడిగా చేసేది సర్వ జ్ఞానానురాగమే జిల్లెళ్ళమూడి అమ్మ

[ప్రత్యేక విలేఖరి]

జిల్లెళ్ళమూడి, ఏప్రిల్ 4. జిల్లెళ్ళమూడిలో మాతృశ్రీ అనసూయదేవి 58వ జన్మదినోత్సవం మార్చి 27న అత్యంత వైభవోపేతంగా జరిగింది. ఆ సందర్భంగా అమ్మ మాట్లాడుతూ— ఏ కారణాలకూ, కోరికలకూ కట్టుబడక, ఏ పరిమితులకటు, పరిధులకూ పట్టుబడక అందరినీ సమానంగా ప్రేమించగలగడమే మానవుని పరిపక్వతకూ, పరిపూర్ణతకూ చిహ్నమనీ, అదే మానవుణ్ణి మాధవుణ్ణి చేస్తుందనీ ప్రవచించారు.

ప్రేమను పంచిపెట్టే విషయంలో అపాత్రదానమనేదే లేదని ఉదాహరించారు. అన్నదానం చేసే విషయంలో ఆకలికూత్రమే అర్హత అని వివరించారు.

అనాడు ఉదయం గం. 10.45 ని.లకు స్వాగత గీతాలాపన చేస్తుండగా రమణీయంగా అలంకృతమైన వేదికపైకి అమ్మవచ్చారు.

వేదపండితులు స్వస్తి వచనాలు పఠిస్తుండగా, మంగళవాద్యాలు మారోగుతుండగా— అమ్మకు అగ్రజులైన శ్రీ సుబ్బన్న రామచరణ్, డాక్టర్ పిట్టూరి సుబ్బారావులచే అమ్మకు తైలాభ్యంజనం జరిగింది. మాతృశ్రీ ఆశ్రయాన పరిషత్, నెల్లూరుశాఖ వారిచే సమర్పింపబడిన బర్త్‌డే కేకును అమ్మకోశారు. జ్యోతిర్మయుడయిన శ్రీ కాసు రాధాకృష్ణారెడ్డిని నూతన వస్త్రాలతో అలంకరించి పుష్పగుచ్ఛం అమ్మకు గల అపారమయిన కృషిని అభివర్ణించారు.

సర్వలోకపూజ్యురాలు శ్రీ బెజవాడ వెంకట్రామయ్య, వేద ప్రాశస్త్యాన్ని గురించి ప్రసంగించారు. అమ్మ వేద పండితులందరికీ ఆశీస్సులతో అందజేశారు.

మధ్యాహ్నం గం. 12—30ని.లకు ఆంధ్రబ్యాంకువారు రాష్ట్ర ప్రభుత్వం వారి సహాయంతో జిల్లెళ్ళమూడిలో నిర్మిస్తున్న సైక్లోన్ షెల్టరుకు అమ్మ శంకుస్థాపన చేశారు. ఆ సందర్భంగా ఆంధ్రబ్యాంకు గుంటూరు రీజినల్ మేనేజరు శ్రీ యం. కృష్ణారావు ప్రసంగిస్తూ— ఏటేటా రూపాయల విరాళాన్ని ఉదారంగా యిచ్చిన ఆంధ్రబ్యాంకు ఉద్యోగులను ప్రశంసిస్తూ, అంతే మొత్తాన్ని మ్యాచింగ్ గ్రాంటుగా యిచ్చిన రాష్ట్ర ప్రభుత్వం వారికి కృతజ్ఞతలు తెలియచేశారు. ఆర్. అండ్ బి. సైక్లోన్ శాఖ ఎగ్జిక్యూటివ్ యింజనీరు శ్రీ సి. రాజగోపాలరావు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

తర్వాత బాపట్ల—పెదనందిపాడు రోడ్డు నుండి జిల్లెళ్ళమూడి వరకూ గల 2, 3 కిలో మీటర్ల అప్రోచ్ రోడ్డుకు తారువేసిన సందర్భంగా క్రొత్తరోడ్డుకు అమ్మ ప్రారంభోత్సవం చేశారు. ఈ రోడ్డులో జిల్లెళ్ళమూడి దారి సుగమమయింది. అనేక సంవత్సరాలుగా సర్వేశ్వరమూ యాత్రికులుపడే కష్టనష్టాలు నివారణ కలిగింది. శ్రీనిత్యజనని పరిషత్ సర్వాధికారి డాక్టర్ పి. రాధాకృష్ణశర్మ ప్రసంగిస్తూ, అనతికాలంలో రోడ్డు నిర్మాణం పూర్తిచేసిన కంట్రాక్టర్‌నూ, ఆర్. బి. సిబ్బందినీ, సైక్లోన్ షెల్టరు విషయంలో అత్యంత శ్రద్ధను తీసుకున్న ఆంధ్రాబ్యాంకు ఉన్నతాధికారులనూ, రాష్ట్ర ప్రభుత్వం వారిని అభినందిస్తూ, కృతజ్ఞతలు అందచేశారు.

అనాడు 5వేల మంది పైగా భోజనం చేశారు. డాక్టర్ పి. సుబ్బారావు అమ్మకు ప్రత్యేకమయిన పూజ చేసుకున్నారు.

హైకోర్టులోనూ 23వ తేదీన 61 మంది బుద్ధిమంతులే జరుపబడిన అండ్ర నాయకులు ప్రధానోపన్యాసం, 24వ తేదీన జరిగిన ఆంధ్రప్రదేశ్ శిక్షణా కార్యక్రమం, 26వ తేదీన జరిగిన ఏకాదశ లక్ష లలిత సహస్రార్చన విశేష కార్యక్రమాలు. [ఆ. వి.]



కొండకి ముందు — తర్వాత

వ్యక్తిగత సమస్యలతోనూ, ఆర్థికపరమైన చికిత్స, జీవితంలో ఆరోగ్యమునకు, యౌవన సమయమునకు ఉత్తేజ చికిత్స చేయబడును. 30 సం. అనుభవముగల భారతప్రభుత్వస్పెషలిస్ట్

Dr. RAI (Govt. Regd)

సమయం : ఉ. 8 గం. నుండి 1 సం. వరకు, సా. 4 సం. నుండి 9.30 గం. వరకు. ఆదివారము సెలవు లేదు. ఫోన్: 74658.

రాయ్ మెడికల్ హాల్

[illegible] ఎదురుగా పిటలంబాద్—ఫోన్ : 76795.

అభివందనములు

శంకరాభరణం (ఈస్ట్‌మన్ కలర్)

జాతీయ అవార్డు గెలుచుకున్న శుభ సందర్భంలో

డైరెక్టరు : కె. విశ్వనాథ్

నిర్మాతలు, ఇ. నాగేశ్వరరావు,

ఆకాశం శ్రీరాములు మరియు

ఈ చిత్రం యొక్క యూనిట్‌కు అభివందనములు తెలియజేస్తున్నాము.

ఇట్లు : శ్రీ సుందర్ లాల్ నహతా



ఈ దివ్య థియేటర్ లలో విజయవంతంగా ప్రదర్శింపబడుచున్నది

రాయల్ సి/సి—హైదరాబాదు 2.30, 5.45, 9.00

మంజు సికిందరాబాద్ రోజు ఉ. 11 గంటలకు

వెంకటరామ కళామందిర్ నర్తకి శ్రీ వెంకటేశ్వర టాకీస్

వరంగల్ ఖమ్మం కరీంనగర్

Printed and published for Nageswara Rao Estate Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Tankee Bath, Hyderabad-29. Editor: S. Radha Krishna Phones: 36991/35867

తప్పక చూడండి!

కృష్ణ కమలాలు శ్రీ విజయకృష్ణ మూవీస్

సంఘం చెక్కిన శిల్పాలు

ఈస్ట్‌మన్ కలర్

స్క్రీన్‌ప్లే-దర్శకత్వం విజయనిర్మల

విజయవాడ, శైలజా A.C లో 3-4-1980 నుండి అన్ని ఆటలకు అడ్వాన్సు బుకింగ్ ఇవ్వబడుతుంది

పాట పాటకు చప్పట్లు! ప్రేక్షక లోకానికి ముచ్చట్లు!!